విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 121 | volume: 1, Issue: 121 | శనివారం 29 నవంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

## టీ20 వరల్డ్ కప్ విజేతలతో ప్రధాని భేటీ



**–యువత ధైర్యసాహసానికి నిదర్శనంగా నిలిచిన టీమ్ విజయాలు...**

**న్యూఢిల్లీ,** బ్లైండ్ ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్‌ను గెలిచిన భారత మహిళా జట్టుతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అద్భుత ప్రతిభతో, పట్టుదలతో, అసాధారణ కృషితో ప్రపంచ వేదికపై భారత జెండాను ఎగురవేసిన ఈ జట్టు సభ్యులను ప్రధాని అభినందించారు. సవాళ్లను ఎదుర్కొంటూ జట్టు సాధించిన విజయం దేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. భేటీ సందర్భంగా ప్రధాని మోదీ, క్రీడల ప్రపంచం మాత్రమే కాదు, జీవితంలో కూడా కష్టపడి పనిచేసే వారికి విజయమే ఫలితమని చెప్పారు. శ్రమ, ధైర్యం, పట్టుదలుఈ మూడు విలువలు విజయంలో కీలకమని, ఈ జట్టు అదే దారిని చూపిందని ఆయన అన్నారు. బ్లైండ్ క్రికెట్ జట్టు కేవలం ట్రోఫీనే కాక, కోట్లాది భారతీయుల హృదయాలను కూడా గెలుచుకుందని పేర్కొన్నారు. ఈ జట్టు విజయం భారత యువత ధైర్యసాహసాన్ని, సహనాన్ని, తమ కలలను సాధించాలన్న సంకల్పాన్ని ప్రపంచానికి తెలియజేస్తోందని ప్రధాని చెప్పారు. దృష్టిపరమైన సవాళ్ల మధ్య కూడా ఇంతటి శిఖరాన్ని అందుకోవడం భారత యువతకు ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు. కేవలం క్రీడాకారిణులకే కాక, దేశంలోని ప్రతి యువతికి ఈ జట్టు విజయ కథ ధైర్యం, ఆశ, పట్టుదల విలువలను నేర్పుతోందని పేర్కొన్నారు. దేశాన్ని అంతర్జాతీయ వేదికపై మరింత ఎత్తులో నిలిపినందుకు జట్టు సభ్యులకు ప్రధాని అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మేడారం జాతరకు భారీ ఏర్పాట్లు



మేడారం ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర కోసం ఈసారి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఆదివాసీ పూజా విధానాలు, సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలకు అనుగుణంగా శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. ప్రతి నిర్మాణం, ప్రతి సదుపాయం పూజారులు, గిరిజన పెద్దల సూచనలతోనే రూపుదిద్దుకుంటోంది. ఈ రోజు వరంగల్ జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో మంత్రులు దనసరి అనసూయ (సీతక్క), కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ బలరాం నాయక్ పాల్గొన్నారు. అందరూ కలిసి అమ్మవార్లను దర్శించి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం జరుగుతున్న నిర్మాణ పనులను పర్యవేక్షించి, పురోగతిపై అధికారులను ప్రశ్నించారు. మేడారం జాతర భవిష్యత్ తరాలకు కూడా ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా నిలవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గద్దెల సామర్థ్యాన్ని 3 వేల నుండి 10 వేల భక్తులను ఏకకాలంలో ఆతిథ్యం ఇవ్వగల స్థాయికి పెంచుతున్నారు. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల ప్రాంగణాన్ని విస్తరించడంతో పాటు, దర్శన మార్గాల అభివృద్ధి, బెల్లం సమర్పణకు ప్రత్యేక లైన్లు, జంపన్న వాగులో స్నానాలకు అవసరమైన సదుపాయాలను మెరుగుపరుస్తున్నారు. ముందస్తు మొక్కుల కోసం వచ్చే భక్తులకు అసౌకర్యం లేకుండా ప్రధాన రహదారుల మరమ్మత్తులను అత్యవసరంగా పూర్తి చేయాలని మంత్రి పంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అధికారులను ఆదేశించారు. జాతర ప్రతిష్ఠకు తగ్గట్టుగా భారీ స్వాగత తోరణాలు, పార్కింగ్ ప్రదేశాలు, తాగునీరు, శానిటేషన్ వంటి మౌలిక సదుపాయాలు కూడా వేగంగా సిద్ధమవుతున్నాయి. జాతర ప్రారంభానికి ముందే అన్ని పనులను పూర్తిచేస్తామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణను పెంచినట్లు అధికారులు తెలిపారు.

## ఒక్క చిట్కా మీ జీవితాన్నే మార్చేస్తుంది అంటూ మోసం

**హైదరాబాద్,** సోషల్ మీడియా వేదికల్లో నకిలీ ఇన్వెస్ట్‌మెంట్ టిప్స్ పేరుతో మోసాలు పెరిగిపోతున్నాయని తెలంగాణ పోలీసులు అప్రమత్తం చేశారు. 'ఒక్క చిట్కాతో మీ జీవితాన్నే మార్చేస్తాం', 'ఫ్రీ ఇన్వెస్ట్‌మెంట్ టిప్స్' అంటూ అనుమానాస్పద వ్యక్తులు ప్రజలను గ్రూపుల్లోకి




ఆకర్షిస్తున్నారని పోలీసులు పేర్కొన్నారు. ఎక్కువ లాభాలు వస్తాయని ఆశపెట్టే ఈ మోసగాళ్ల బారిలో పడితే భారీ నష్టం తప్పదని హెచ్చరించారు. ఇటీవలి కాలంలో టెలిగ్రామ్, వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో స్టాక్ టిప్స్, క్రిప్టో ఇన్వెస్ట్‌మెంట్, ఫారెక్స్ లాభాలు అంటూ అకౌంట్లు తెరచి ప్రజలను టార్గెట్ చేస్తున్నారు. తప్పుడు స్క్రీన్‌షాట్లు, ఫేక్ ప్రాఫిట్ ప్రూఫ్‌లు చూపించి నమ్మకం కల్పించి, చివరికి పెట్టుబడులు సేకరించి పరారవుతున్న దుస్థితి నెలకొంది. ఈ మోసాల బారినపడి పలువురు లక్షల రూపాయలు కోల్పోయిన ఘటనలు ఇటీవల పోలీసులకు చేరాయి. లాభాలు హామీ ఇస్తామని చెప్పే వాళ్లను వెంటనే అనుమానించాలని సూచించారు. "ఇన్వెస్ట్‌మెంట్ టిప్స్‌తో జాగ్రత్త ఆర్థికంగా కుంగిపోవడమే తప్ప లాభం దక్కదు" అని పోలీసుల హెచ్చరిక. తెలంగాణ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, అనుమానాస్పద లింకులు, ఫేక్ గ్రూపులు, తెలియని నెంబర్ల నుండి వచ్చే టిప్స్‌ను వెంటనే దూరం పెట్టాలని సూచించారు. ఏదైనా మోసం జరిగినట్లయితే సాక్ష్యాలు సహా 1930 సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. ఆర్థిక మోసాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు స్పష్టం చేశారు.

## పార్లమెంట్ భవనానికి మరింత బలోపేతమైన భద్రత



**–సీఐఎస్ఎఫ్ ఆధునికీకరణ చర్యలు...**
**–యాక్సెస్ కంట్రోల్ నుండి ఇంటర్నల్ సెక్యూరిటీ వరకు అప్‌గ్రేడెడ్ ఫ్రేమ్‌వర్క్...**
**–3,300 మంది సీఐఎస్ఎఫ్ సిబ్బందితో బహుస్థాయి భద్రతా వ్యవస్థ...**
**–డ్రోన్, సైబర్, శిక్షణతో ఫ్యూచర్–రెడీ ఫోర్స్...**

**న్యూఢిల్లీ,** పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్ భద్రతను మరింత పటిష్టం చేస్తూ సీఐఎస్ఎఫ్ ఆధునికీకరణ చర్యలను చేపట్టింది. సమగ్ర సమీక్ష అనంతరం యాక్సెస్ కంట్రోల్, పరిమితి భద్రత (పెరిమీటర్ సెక్యూరిటీ), అంతర్గత భద్రత, కౌంటర్ టెర్రర్ రెడీనెస్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ వంటి అంశాలన్నింటినీ అప్‌గ్రేడ్ చేసినట్లు ఈ దళం ప్రకటించింది. భారత ప్రజాస్వామ్య హృదయమైన పార్లమెంట్‌కు ఏపాటివైనా ముప్పులు ఎదుర్కొనే సామర్థ్యంతో భద్రతను సీఐఎస్ఎఫ్ బలోపేతం చేస్తోంది. ఈ అప్‌గ్రేడెడ్ వ్యవస్థలో భాగంగా 3,300 మంది సీఐఎస్ఎఫ్ సిబ్బంది పార్లమెంట్ భవన సముదాయంలో నియోజకులయ్యారు. అత్యాధునిక స్క్రీనింగ్ సిస్టమ్‌లు, యాక్సెస్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీలు, అనుమానాస్పద కదలికలను గుర్తించే ప్రత్యేక సెన్సార్ వ్యవస్థలు ఉపయోగిస్తున్నారు. స్థానికస్థాయి భద్రతా సిబ్బందికి డ్రోన్ ఆపరేషన్స్, సైబర్ సెక్యూరిటీ, రెస్పాన్స్, అలాగే మరియు ఆర్మీ మాడ్యూల్‌ల పై ప్రత్యేక శిక్షణ ఇవ్వబడింది. ఈ శిక్షణలు ఏవైనా అత్యవసర పరిస్థితులను వేగంగా, ఖచ్చితంగా ఎదుర్కొనేలా సీఐఎస్ఎఫ్‌ను సిద్ధం చేస్తున్నాయి. భద్రతా సిబ్బందిపై విధుల కేటాయింపులోనూ మార్పులు చేస్తూ మరింత క్రమశిక్షణతో కూడిన వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. అంతేకాదు, వివిధ భద్రతా సంస్థలతో క్రమం తప్పని మల్టీ ఏజెన్సీ డ్రిల్లులు నిర్వహించడం ద్వారా సమన్వయం, స్పందన సామర్థ్యాలను పెంచుతున్నారు. భారత ప్రజాస్వామ్యం నడిచే పార్లమెంట్‌కు రక్షణ వలయంగా నిలిచే సీఐఎస్ఎఫ్, ఎల్లప్పుడూ సురక్షితమైన, స్థిరమైన వాతావరణాన్ని కల్పించేందుకు నిబద్ధంగా పనిచేస్తుందనే విషయం మరోసారి స్పష్టం చేసింది.

## వర్షం ఎంతపడ్డా హైడ్రా ఉందనే భరోసా



- ఎంఈటీ బృందాలను అభినందించిన కమిషనర్ ఏ.వి. రంగనాథ్...
- 150 రోజుల మాన్సూన్ సేవల్లో 1.62 లక్షల పనులు పూర్తి...
- క్యాచ్‌పిట్లు, నాలాలు, కల్వర్ట శుభ్రతతో వరద ముప్పు నివారణ...
- ఉత్తమ సేవలందించిన 30 మందికి అవార్డులు, సన్మానాలు...

హైదరాబాద్ ఈ సంవత్సరం హైడ్రా మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాల సేవలు నగర ప్రజలకు విశేష భరోసా కల్పించాయని హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ తెలిపారు. భారీ వర్షాలు కురిసినా నగరం వరద ముంచెత్తకుండా ముందస్తు చర్యలతో డీఆర్ఎఫ్, ఎస్ఎఫ్‌వోలు, మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లు క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేశారని ఆయన ప్రశంసించారు. మాన్సూన్ సేవల 150 రోజుల పూర్తి సందర్భంగా జలవిహార్‌లో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడారు. కమిషనర్ మాట్లాడుతూ వర్షాల వేళ వర్షనీళ్లు ఎక్కడా నిల్వ కాకుండా ఉండేలా క్యాచ్‌పిట్లు, కల్వర్టు, నాలాల్లో పూడిక తొలగింపు కార్యకలాపాలను నిత్యం పర్యవేక్షించామని చెప్పారు. నగర ప్రజలకు వరదల బెంగ లేకుండా నిరంతరం పనిచేసిన ఎంఈటీ బృందాల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. "సమస్యను మాత్రమే పరిష్కరించి వెళ్లకుండా, ఆ సమస్యకు కారణాలు ఏంటో గుర్తించి పని చేసిన తీరు అభినందనీయం" అని పేర్కొన్నారు. కుంభవృష్టి వానలు కురిసినా నగరం వరదల్లో మునగకుండా చూసిన తీరు ప్రశంసనీయం అని కమిషనర్ అన్నారు. ఒకే రోజు 10%–%18 సెం.మీ. వర్షపాతం నమోదు అయిన సందర్భాలు చాలానే ఉన్నా, నగరం నిలిచిపోయే పరిస్థితి రాకుండా డీఆర్ఎఫ్, ఎస్ఎఫ్‌వోలు, మెట్ టీమ్‌లు కలిసి పని చేశారని తెలిపారు. నాలాల నుంచి 3,000 లారీలు పూడికను తొలగించి నీటి ప్రవాహ మార్గాలను సాఫీగా ఉంచిన దృఢతను ప్రజలు గమనించారని అన్నారు. ఈ సందర్భంలో హైడ్రా ఉద్యోగుల వ్యక్తిత్వ వికాసం, ఆర్థిక క్రమశిక్షణ కోసం ప్రత్యేక తరగతులు కూడా నిర్వహించామని కమిషనర్ వెల్లడించారు. నిపుణులు వంగా రాజేంద్రప్రసాద్, ఎం. నర్సింగ్, చిల్లంచెట్టి గణేష్‌లకు కమిషనర్ మెమెంటోలు అందజేశారు.

## పంచాయతీ ఎన్నికలపై స్టే ఇవ్వలేమన్న హైకోర్టు



**హైదరాబాద్,** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే మొదలైనందున ఈ దశలో స్టే విధించడం సాధ్యం కాదని హైకోర్టు తేల్చిచెప్పింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం విడుదల చేసిన జీవో 46ను సవాలు చేస్తూ అత్యంత వెనుకబడిన వర్గాల సంఘాలు దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత స్టే కోరడం అర్థం కాదని కోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్లు, బీసీ వర్గాల్లో విభజన ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలని, అత్యంత వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని కోరారు. జీవో 46 తమను నష్టపరిచిందని వాదిస్తూ ఎన్నికలపై స్టే ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఎన్నికల ప్రక్రియ ఒకసారి ప్రారంభమైన తర్వాత న్యాయస్థానం జోక్యం చేసుకోవడం ఎన్నికల వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందని కోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తమ వాదనలను సమగ్రంగా వివరించే కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. రిజర్వేషన్ల విధానం, శాతం, వర్గీకరణ, జీవో 46 అమలు నేపథ్యంలో ఏర్పడిన వివాదాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోర్టు సూచించింది. కేసు విచారణను ఎనిమిది వారాలకు వాయిదా వేసింది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలతో వేగంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో, హైకోర్టు నిర్ణయం ఎన్నికల షెడ్యూల్ యథావిధిగా కొనసాగేందుకు అనుకూలంగా ఉంది.

## మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**-బహుజన సేన నాయకులు ప్రభుత్వం పూలే దంపతుల విగ్రహాలను వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేయాలి జింక శ్రీధర్...**

**వేములవాడ నవంబర్ 28 (మన వార్త )**వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ కార్యాలయం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి తెలిపారు. ఈ సందర్భంగా బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశం లోనే మొదటి సంఘ సంస్కర్తగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, స్త్రీలకు చదువును అందించడం కోసం పూలే తన భార్యనే మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారని, సమాజంలో ఉన్న అసమానతలపై అలుపెరగని పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి పూలే అని కొనియాడారు. సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి శూద్ర వర్గాలకు చదువులు అందించిన మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, వేములవాడ పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల స్ఫూర్తి అందించడం కోసం వారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన వేములవాడ మండల అధ్యక్షుడు నేదూరి శ్రీకాంత్, మల్లారం హరీష్, నేదురి రాజు, కట్కూరి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు...

**నిజాంపేట నవంబర్ 28( మన వార్త ప్రతినిధి)**నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలను గ్రామ యువజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి తన జీవితాన్ని త్యాగం చేసి సమానత్వానికి ప్రతిగా నిలిచారని కొనియాడారు. మహనీయులు చూపించిన సామజిక న్యాయం, విద్య, సమానత్వం అనే మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన సంఘాల నాయకులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, కొమ్మాట బాబు, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, గరుగుల శ్రీనివాస్, సూరా రాములు, బండారి చంద్రయ్య, సామల మహేష్, కరుణాకర్ రెడ్డి, బండారి ప్రశాంత్,బాబు, ఎల్లం యాదవ్,పంపరినగేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని రకాల రాజకీయ పార్టీలు సహకరించాలి

**-బెజ్జంకి ఎంపిడివో కే. ప్రవీణ్...**

**బెజ్జంకి, నవంబర్ 28( మన వార్త రిపోర్టర్ )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా బెజ్జంకి మండలంలోని వివిధ రాజకీయ పార్టీ నేతలతో ఎంపీడీవో ప్రవీణ్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీ నేతలు, ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలఅధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు కొలిపాక రాజు, సిపిఎం బెజ్జంకి మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ తదితరులు పాల్గొన్నారు.



## కోహెడ లో వీధి కుక్కల హల్చల్

**కోహెడ నవంబర్ 28 (మన వార్త రిపోర్టర్)** సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో, గ్రామీణ రహదారులపై వీధి కుక్కల బెడద రోజురోజుకు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. కుక్కలు పలువురిపై దాడులు చేస్తుండటంతో పలువురు గాయాలపాలై అసుపత్రులకు పరుగులు తీస్తున్నారని వినికిడి,గ్రామాల్లో తెల్లవారుజామున కొందరు వాకింగ్‌కు వెళ్లే వారు కుక్కల బారిన పడి గాయాలయ్యారు. వీధి కుక్కల గుంపులు గుంపులుగా తిరుగుతూ పాదచారులు, వాహనదారులపై, ముగ జీవాలపై దాడి చేస్తున్నాయని,ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. అధికారులు స్పందించి కుక్కల బాధ నుండి కాపాడాలని ప్రజలు, వాహన దారులు కోరుతున్నారు.



## రైతులు వరి కొయ్యకాల్లను కాల్చి భూసారని కోల్పోవద్దు...

**-జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్...**

**చిన్న శంకరంపేట నవంబర్ 28( మన వార్త ప్రతినిధి)**రైతులు వరి పంట పండిన తర్వాత కొయ్యకాలను కాల్చివేయడం సరైన పద్ధతి కాదని జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ అన్నారు శుక్రవారం మండలంలోని అంబాజీపేట గ్రామంలో వరి పంట పండించిన వ్యవసాయ భూములను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి పంట పండించిన తర్వాత కొయ్య కాలును కాల్చడం ద్వారా రైతులకు అనేక విధాలుగా నష్టం వాటిల్లుతుందని ముఖ్యంగా వాయు కాలుష్యం వెలువడుతుందని ధిని ద్వారా కార్బన్ మోనాక్సైడ్ కార్బన్డయాక్సైడ్ మిథైన్ వాయువులు వెలుపడతాయని వీటి ద్వారా మనుషులకు అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు అంతేకాకుండా భూమిలో భూసారం తగ్గి పోయి పంట దిగుబడులు తగ్గుతాయని తెలిపారు పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు నశించిపోతాయని రైతులు కోయ కాలు కాల్చకుండా పంట పండిన తర్వాత గడ్డి పశుపోషణకు వాడుకోవాలని లేదంటే కోయ కాలు భూమిలోనే దున్నివేయడంతో భూసారం పెరిగి పంట దిగుబడులు పెరుగుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి మధులిక, రైతులు పాల్గొన్నారు



## చెక్ పోస్ట్ ల వద్ద 24/7 అప్రమత్తంగా ఉంటూ ప్రతీ వాహనాన్నిక్షుణ్ణంగా తనిఖీ చేయాలి

**-సిద్దిపేట సిపి విజయ్ కుమార్...**

**బెజ్జంకి,నవంబర్28( మన వార్త రిపోర్టర్)**గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా...సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవక్కపల్లి రాజీవ్ రహదారిపై ఏర్పాటు చేసిన ఎస్ఎస్టి చెక్ పోస్ట్ ను సిద్దిపేట సిపి విజయ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేసి చెక్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎలాంటి మద్యం,డబ్బు సరఫరా కాకుండా జిల్లాలో సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, చెక్ పోస్ట్ ల వద్ద విధులలో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ జిల్లా లోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ మద్యం,డబ్బు రవాణా అడ్డుకట్ట వేయాలని చేయాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తప్పని సరిగా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబందనలు పాటించాలని,తనిఖీల్లో సరైన ఆధారాలు లేకుండా 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్లినట్లయితే సీజ్ చేయాలని,అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం పెళ్లిళ్లు,ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళున్న వారు సరైన పత్రాలతో డబ్బులు తీసుకెళ్లాలని సూచించారు. నగదుకు సంబంధించిన తగిన ఆధారాలు, ధ్రువపత్రాలను వెంటే ఉంచుకోవడం ఉత్తమమని,ఎన్నికల నియమావలిని అందరూ పాటిస్తూ వాహనాల తనిఖీలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను,బెజ్జంకి ఎస్సై సౌజన్య తదితరులు పాల్గొన్నారు.




## సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు...

**-ఇతరుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు ఉంటాయి...**

**-ఎస్ఐ పొదిలి వెంకన్న...**

**మధిర, నవంబర్28( మన వార్త):**మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పొదిలి వెంకన్న హెచ్చరించారు. శుక్రవారం తన కార్యాలయంలో ఎస్ఐ వెంకన్న మాట్లాడారు. ఇతరుల మనో భావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు. ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం.. షేర్ చేయడం నేరంగా పరిగణించ బడుతుందని అన్నారు. ఏ గ్రూపులోనైనా ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణిస్తామని తెలిపారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్ట్ లు ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకన్న హెచ్చరించారు.




## భూక్య జంపన్న 23 విడత ఉచిత కంటి వైద్యం విజయవంతం

**ములుగు జిల్లా నవంబర్28 మన వార్త ప్రతినిధి** విజయవంతంగా కంటి ఆపరేషన్ చేయించుకుని ములుగు చేరుకున్న ములుగు జిల్లా ప్రజలు భూక్య జంపన్న ఆధ్వర్యంలో నిర్వహించిన 23వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం బుధవారం రోజున నిర్వహించగా ఆపరేషన్ నిమిత్తం శంకరా కంటి హాస్పిటల్ కు పంపించగా కంటి సమస్యతో బాధపడుతున్న వారిని ఆపరేషన్ విజయవంతంగా చేయించిన భూక్య జంపన్న ఈరోజు ఆపరేషన్ చేయించుకున్న వారు ములుగు చేరుకున్నారు వారితో భూక్య జంపన్న వారి యోగక్షేమాలు తెలుసుకొని నెల రోజులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు అలాగే ఆపరేషన్ చేయించుకున్న ప్రజలు భూక్య జంపన్న కి నిండు మనసుతో ఆశీర్వదించారు భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఇప్పటివరకు 23 విడతలుగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాలలో ఇప్పటివరకు 14680 మంది వివిధ గ్రామ ల మండలాల ప్రజలకు ఉచిత బీపీ, షుగర్,ఇతరేతర టెస్టులు చేయించడం జరిగింది అందులో డాక్టర్ల సలహా మేరకు అవసరం రీత్యా ఉచిత మందులు ఇవ్వడం జరిగింది . ఇప్పటివరకు భూక్య జంపన్న ఆధ్వర్యంలో 2633 మంది పేద ప్రజలకు ఉచిత కంటి ఆపరేషన్ చేయించడం జరిగింది.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మానేగళ్ల...


**రామాయపేట నవంబర్ 28( మన వార్త ప్రతినిధి )** రామాయంపేట మండలంలో టిఆర్ఎస్ పార్టీకి షాక్ మీద షాక్ తగులుతుంది ఈనెల 27న ధర్మారం మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్ధిరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీలో చేరగా నేడు తాజాగా ఝాన్సీ లింగాపూర్ మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రామకృష్ణయ్య టి పి సి సి రాష్ట్ర నాయకులు చౌదరి సుప్రభాత్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన ఆయనకు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు, మానెగల రామకృష్ణయ్య తో పాటు క్రీడాకారుడు ఏలియాతో పాటు మరో 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ చేపట్టిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరడం జరిగిందని పార్టీ పిలుపుమేరకు కార్యక్రమాలలో పాల్గొంటూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకుడు చౌదరి సుప్రభాతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బైరం కుమార్, సీనియర్ నాయకులు పొట్టి అక్షయ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవికుమార్, పోచమ్మల గణేష్, సాకేత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## నివాసాల మధ్య వైన్ షాపులు పెడితే ఊరుకునేది లేదు

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు...**

**మధిర,నవంబర్ 28(మన వార్త):**నివాసాల మధ్య వైన్ షాపులు పెట్టె ఆలోచనలు మానుకోవాలి నూతన వైన్ షాప్ టెండర్ల దక్కించుకున్న లైసెన్స్ దారులను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు కోరారు. ఈ మేరకు శుక్రవారం పత్రికలకు ఇచ్చిన ఒక ప్రకటన విడుదల చేశారు. నివాసాల మధ్య వైన్ షాప్ పెడితే ... మహిళలకు,విద్యార్థులకు రాకపోకలకు ఇబ్బంది గా మారే ప్రమాదం ఉందని, నిత్యం మందు బాబులతో మహిళలు భయభ్రాంతులకు గురై అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కొనసాగించిన వైన్ షాపుల కాడే కొనసాగించాలని లేదా,వైన్ షాపులు ఊరు బయట ఏర్పాటు చేసుకొనేలా అధికారులు వైన్స్ లైసెన్స్ దారులకు సూచనలు చేయాలన్నారు. లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళల సమీకరించి లైసెన్స్ రద్దుకై పిలుపునిస్తామని హెచ్చరించారు.



## కుటుంబ నియంత్రణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి...

**-డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు....**

**జమ్మికుంట, నవంబర్ 28( మన వార్త ప్రతినిధి):**కుటుంబ నియంత్రణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి డీ ఎం హెచ్ ఓ సూచించారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నవంబర్ 21 నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ పక్షోత్సవాలను నిర్వహిస్తుంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో నవంబర్ 28 నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ కుటుంబ నియంత్రణ శిబిరాలను నిర్వహిస్తుంది. దీంట్లో భాగంగా శుక్రవారం జమ్మికుంటలో నిర్వహిస్తున్న కుటుంబ నియంత్రణ శిబిరాన్ని హుజూరాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు సందర్శించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ చేసుకోవడానికి వచ్చిన వ్యక్తులకు కోత కుట్టు లేని నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ ఆపరేషన్ పై అవగాహన కల్పించడంతోపాటు ఆపరేషన్ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి క్లుప్తంగా వివరించారు. శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించడంలో పురుషులు ముందుండాలని సూచించారు. అర్హులైన పురుషులు



నవంబర్ 29 వ తేదీ, డిసెంబర్ 1వ తేదీ రోజులలో జమ్మికుంట ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి లో, డిసెంబర్ 2 మరియు 4 తేదీలలో హుజరాబాద్ ఏరియా ఆసుపత్రి లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకోని, కుటుంబ నియంత్రణ శిబిరాలను అర్హులైన పురుషులు సద్వినియోగం చేసుకోవలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,సూపర్వైజర్ సదానందం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర్లు రాజకీయంగా ముందుకు సాగాలి

**ములుగు జిల్లా నవంబర్28 మన వార్తా ప్రతినిధి** జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచిగా, వార్డు మెంబర్లుగా, రాష్ట్రవ్యాప్తంగా అవకాశం ఉన్న ప్రతి స్థానములు సర్పంచులుగా,వార్డ్ మెంబర్లుగా, కుమ్మర కులస్తులు పోటీ చేయాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం పిలుపునివ్వడం జరిగింది, బీ.సీ స్థానంలో కాకుండా జనరల్ కోటాలో కేటాయించిన ప్రతి చోట కుమ్మరి ఐక్యంగా ఉండి ప్రతి కుమ్మరి కులస్తుల్ని గెలుపుకు భాషటగా నిలవాలని కోరడం జరిగింది, రాజకీయాలకు అతీతంగా గ్రామంలోని ప్రతి ఓటర్లను కలిసి అన్ని కులాల వారినిమన్ననలను పొంది ప్రతి ఓటును మన వ్యక్తికి ఓటు వేసేటట్లు కృషి చేయాలి,ప్రభుత్వాలు నుండి వచ్చే నిధులు గ్రామ అభివృద్ధి కోసం పనిచేసే గ్రామ ప్రజల మన్ననలు పొందే విధంగా పాటుపడాలని కోరడం జరిగింది, తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (TRKS ) రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నడికుడ జయంత్ రావు నాయకత్వంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్, రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం మరియు రాష్ట్ర కమిటీ సూచనలతో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థికి కులస్తులము అండగా ఉండాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం ములుగు జిల్లా కుమ్మరిసంఘం అధ్యక్షులు చేల్పూర్ రాజ్ కుమార్ ఉపాధ్యక్షులు విజేందర్ కందికొండ అశోక్ గౌరవాధ్యక్షులు ఆషాడం దేవేందర్ ధర్మారావు పిలుపునివ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (TRKS ) మరియు రాష్ట్ర కార్యవర్గం

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం
(రి.నెం. 87/2018)
TRKS

## నర్సాపురంలో సికెల్‌సెల్ ప్రత్యేక వైద్య శిబిరం

**భద్రాచలం రూరల్, నర్సాపురం. నవంబర్ 28. ( మన వార్త ప్రతినిధి).**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నర్సాపురం రైతు వేదికలో సికెల్ సెల్ అనీమియా వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరంలో సికెల్ సెల్ వ్యాధి నియంత్రణపై



కేంద్రీకృతంగా వైద్య సేవలు, కౌన్సిలింగ్, జన్యు పరీక్షల కార్యక్రమాలు చేపట్టారు. హైదరాబాద్ నుండి వచ్చిన సికెల్ సెల్ నిపుణ వైద్య బృందం, సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ నిపుణులతో కలిసి శిబిరానికి హాజరై వ్యాధిగ్రస్తులకు నిర్ధారణ, చికిత్స, అవసరమైన ఔషధాలు అందించారు. క్యారియర్‌లకు (ప్రస్తుతం లక్షణాలు లేకపోయినా భవిష్యత్ తరాలకు వ్యాధి సంక్రమించే అవకాశం ఉన్నవారు) కుటుంబ ప్రణాళిక, వివాహం, భవిష్యత్ గర్భధారణ వంటి అంశాలపై సుస్పష్టమైన కౌన్సిలింగ్ నిర్వహించారు. సికెల్ సెల్ అనీమియాతో బాధపడుతున్న వారి ఆరోగ్యస్థితి మరింత ఖచ్చితంగా నిర్ధారించేందుకు రోగుల రక్త నమూనాలను సేకరించి జన్యు విశ్లేషణ కోసం సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీకి పంపించారు. ఈ చర్యల ద్వారా భవిష్యత్‌లో అధిక ప్రమాద గర్భధారణలను ముందుగానే గుర్తించి నివారణాత్మక చర్యలు తీసుకునే అవకాశముందని వైద్య నిపుణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐ.ఏ.ఎస్., అసిస్టెంట్ కలెక్టర్ సౌరభ్, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, జిల్లా సికెల్ సెల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధు వరన్ హాజరై, సికెల్ సెల్ వ్యాధి బారిన పడిన గిరిజన, గ్రామీణ ప్రాంత ప్రజల కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. రోగులు, వారి కుటుంబ సభ్యులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకుని నిరంతర వైద్య పర్యవేక్షణలో ఉండాలని వారు పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన సికెల్ సెల్ వ్యాధిగ్రస్తులు, క్యారియర్‌లు గణనీయ సంఖ్యలో శిబిరంలో హాజరై వైద్య సేవలు పొందారు. ఈ శిబిరం నిర్వహణలో రెండు మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్ రుక్మాకర్ రెడ్డి, డాక్టర్ సుభాష్, మరియు ఫీల్డ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసినట్లు వైద్యాధికారులు తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు..

**కరీంనగర్,నవంబర్28( మన వార్త ప్రతినిధి):**బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముకరంపుర లోని జ్యోతిబాపూలే మైదానంలో మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతిని బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో



అణగారిన వర్గాల అభ్యున్నతి వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతావాది , సమాజంలోని కులపరమైన వివక్షను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని దారపోసిన మహాత్ముడు జ్యోతిబాపూలే అని అన్నారు. వారి జయంతి కైనా ఈ మైదానంలో మహాత్మ జ్యోతిబాపూలే,సావిత్రిబాయి పూలే ఆదిదంపతుల విగ్రహాలు నెల కొల్పలని మాజీ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ కు, ఇప్పుడు ఉన్న బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు , జిల్లా కలెక్టర్ కు మరియు మున్సిపల్ కమిషనర్ కు పలుమార్లు వినతిపత్రం అందించి విన్నవించుకున్నామని, ఆదిదంపతుల విగ్రహాలు నెలకొల్పితే జయంతి , వర్ధంతులకు ఘనంగా నివాళులు అర్పిస్తామని తెలిపారు. ఈ మహనీయుని సాక్షిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలతో రిజర్వేషన్ల పేరుతో చెలగాటం ఆడుతున్నారని వారు వెంటనే స్పందించి మా రిజర్వేషన్లు మాకు కేటాయించాలని లేనిపక్షంలో బీసీల సత్తా ఏంటో చూపెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సీనియర్ నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు , బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నా రోజు రాకేష్ చారి , మంతెన కిరణ్,ఎడ్ల సురేందర్ , దుప్పట్పల్లి మురళి, గాజే ప్రజ్యోత్,బియ్యని తిరుపతి, రవీంద్ర చారి, గుమ్మడి శ్రీనివాస్ , ఏ మనోజ్ తోపాటు బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## జ్యోతిరావ్ బా పూలే జీవితం అందరికీ ఆదర్శం...

**-హుజూరాబాద్ ఇన్చార్జి ప్రణవ్...**

**జమ్మికుంట/ హుజురాబాద్,నవంబర్ 28( మన వార్త ప్రతినిధి):**సమాజంలో అణగారినవర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహోన్నతమైన వ్యక్తి మహాత్మా జ్యోతిరావుబా పూలే అని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్



అన్నారు. శుక్రవారం జ్యోతిరావ్ బా పూలే 136వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సివిల్ ఆసుపత్రి ముందు గల ప్రధాన చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని,ఆది అందరి హక్కు అని,అక్షరాస్యత అందరికి అందాలని కొట్లాడారని,ఆయన స్ఫూర్తితో హుజురాబాద్ నియోజకవర్గంలోనీ ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు. ఇటీవల విడుదల అయిన 15కోట్ల అభివృద్ధి నిధుల్లో భాగంగా హుజురాబాద్ పట్టణంలో కోటి ముప్పై లక్షలతో 4 ప్రధాన చౌరస్తాలను అభివృద్ధి చేస్తున్నామని దాంట్లో ఒకదానికి జ్యోతి బా పూలే పేరు పెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూలే అభిమానులు,పలు సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలలో శాంతిభద్రతలకు ప్రాధాన్యం - ఎస్పీ రోహిత్ రాజ్ ఐ. పి. ఎస్

**కొత్తగూడెం, నవంబర్ 28. ( మన వార్త ప్రతినిధి )**రాబోయే పంచాయతీ ఎన్నికల సందర్భంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐ.పి.ఎస్. తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధికారులు




ఎన్నికల సమయంలో నిర్బంధ వాతావరణం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్లను నగదు, మద్యం లేదా ఇతర వస్తువుల ద్వారా ప్రలోభపెట్టే వారిపై ఎన్నికల నియమావళి కింద కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. ర్యాలీలు, సభలు, ప్రచార కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు మరియు అభ్యర్థులు ముందస్తు అధికార అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసుల వివరాలు సమీక్షించిన ఎస్పీ, వాటి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కల్పిస్తూ పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. "బ్లూ కోల్ట్స్", పెట్రోలింగ్ వాహనాల ద్వారా నిరంతరం పర్యటిస్తూ నేరాల నివారణకు కృషి చేయాలని ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశించారు.

## కొత్తగూడెం సెంట్ మేరీస్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ 2025 జిల్లా స్థాయి పోటీలు...



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం, నవంబర్ 28 ( మన వార్త ప్రతినిధి ):**కొత్తగూడెం సెంట్ మేరీస్ పాఠశాలలో జరిగిన సైన్స్ ఫెయిర్ 2025 జిల్లా స్థాయి పోటీల్లో సెంట్ జేవియర్ పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థి టీ. ఖ్యాతి శ్రీ ప్రతిభ కనబర్చింది. "ఎమర్జింగ్ టెక్నాలజీ" విభాగంలో "కన్వెన్షన్ ఆఫ్ ప్రొటెక్షన్ టు ఇంక్" అనే ప్రాజెక్టుతో ఆమె మొదటి బహుమతి దక్కించుకుంది. అదే పాఠశాల విద్యార్థులైన నవ్యశ్రీ (9వ తరగతి) అది పాత తపస్సు (8వ తరగతి) తపస్సు (8వ తరగతి) లిఖిత (8వ తరగతి) పోటీల్లో పాల్గొని పార్టిసిపేషన్ సర్టిఫికేట్లు పొందారు. కార్యక్రమానికి DIET అధికారులు హాజరయ్యారు. పాఠశాల నుంచి గైడ్ టీచర్లుగా ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## మానవత్వం చాటిన వల్భాపూర్ గ్రామస్తులు

**-అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమైన రాజయ్య గౌడ్ కుటుంబానికి అండగా వల్భాపూర్ గ్రామస్తులు...**

**-గ్రామస్థులు 21,865 రూపాయల ఆర్థిక సహాయం అందజేత...**

**ఎల్కతుర్తి నవంబర్ 28 మన వార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న



దురదృష్టకర అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన చిర్ర రాజయ్య గౌడ్ కుటుంబం పూర్తిగా నిరాశ్రయులైంది. అగ్నిప్రమాదం కారణంగా చిన్నపాటి ఇల్లు, గృహోపకరణాలు, దినసరి వాడుక సామగ్రి అంతా పూర్తిగా కాలిపోయి భారీ నష్టం జరిగింది. కుటుంబం తీవ్ర ఆర్థిక సమస్యల్లో కూరుకుపోయిన నేపథ్యంలో గ్రామస్తులు మనసు విప్పి ముందుకు వచ్చారు. గ్రామ పెద్దలు, యువత, స్థానికులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి మొత్తం రూ. 21,865 ను రాజయ్య గౌడ్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ. ఇలాంటి ప్రమాదాలు ఎవరికి వచ్చినా గ్రామం మొత్తంగా అండగా ఉండాలి. రాజయ్య గౌడ్ కుటుంబం తిరిగి నిలబడేందుకు మనం ఇచ్చే చిన్న సహాయమే అయినప్పటికీ, ఇది ఆ కుటుంబానికి ఎంతో అవసరమైన సమయంలో పెద్ద ఊరటగా ఉంటుంది అని భావోద్వేగంతో పేర్కొన్నారు. సహాయాన్ని అందజేసే కార్యక్రమంలో గ్రామ యువత, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు. రాజయ్య గౌడ్ కుటుంబం సహాయం అందించిన గ్రామస్తులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ సహాయం తాము ఎదుర్కొంటున్న కష్ట పరిస్థితుల్లో ఓ పెద్ద మద్దతుగా నిలిచిందని తెలిపారు. గ్రామస్థుల పరస్పర సహకారం, మానవత్వం మరోసారి వెలుగుచూసిన ఉదాహరణగా ఈ సంఘటన నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గోనే సంచిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం...



**జమ్మికుంట, నవంబర్ 28( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మండలంలోని శంభునిపల్లి గ్రామ శివారులో గుర్తుతెలియని శవం శుక్రవారం లభ్యమైంది. హత్య చేసి గోన సంచిని తాడుతోటి మూట కట్టి గుర్తు తెలియని వ్యక్తులు పడేశారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.సమాచారం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలిస్తున్నారు.మృతునికి సుమారు 30 సంవత్సరాలు వుంటాయని,మమృతదేహాన్ని గుర్తుపట్టితే హుజూరాబాద్ ఏ సిపి కి గాని,పట్టణ సీఐ కి గాని,ఎస్సై కి గాని సమాచారం తెలపాలని పోలీసులు సూచించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆశీర్వదించండి అభివృద్ధి చూపిస్తా

**-నామినేషన్ దాఖలు చేసిన వీరమల్ల సరోజన...**

**ఎల్కతుర్తి నవంబర్ 28 మనవార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా వీరమల్ల సరోజన శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటును సరోజన తెలిపారు గ్రామంలో నూతన లైబ్రరీ, సీసీ రోడ్ల విస్తరణ, పూర్తిస్థాయి డ్రైనేజీ వ్యవస్థ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి వంటి పలు ప్రాధాన్య కార్యక్రమాలను ప్రత్యేక దృష్టితో అమలు చేస్తామని చెప్పారు. గ్రామ ప్రజల అవసరాలను ముందుంచి అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ, ఏనాడు లేని విధంగా తిమ్మాపూర్‌ను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.గ్రామంలో శుద్ధి చేసిన తాగునీటి సరఫరా ఎల్ఇడి వీధి దీపాల ఏర్పాటు పల్లెప్రగతి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం స్వచ్ఛ గ్రామం హరిత గ్రామం లక్ష్యాలతో విస్తృతంగా చెట్ల నాటడం వంటి కార్యక్రమాలను చేపడతామన్నారు.గ్రామంలో యువత కోసం క్రీడా సదుపాయాలు మహిళల కోసం స్వయం సహాయక సంఘాల బలోపేతం వృద్ధులు మరియు వికలాంగులకు ప్రత్యేక సంక్షేమ చర్యలు అమలు చేస్తామని కూడా తెలిపారు.ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నింటికి హుస్నాబాద్ శాసనసభ్యులు రాష్ట్ర బీసీ మరియు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహకారంతో అందిస్తానని నమ్మకం వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సత్ఫలితాలు సాధిస్తానని సరోజన పేర్కొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యులు మైసరాములు...**

**-మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి...**

**గజ్వేల్ నవంబర్ 28 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం దగ్గర జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి ఘన నివాళులర్పించారు జ్యోతీ బా పూలె సత్యశోధక సమాజం ఏర్పాటు చేయడంతో మహారాష్ట్రలో బ్రాహ్మణేతర ఉద్యమం ఒక నిర్దిష్టమైన రూపాన్ని సంతరించుకున్నది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పొలిటికల్ బ్యూరో సభ్యులు మైసరాములు. మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి మాట్లాడుతూ. పీడిత ప్రజలలో, బాంబే కార్మిక వర్గంలోనూ, రైతాంగంలోనూ, పూనాలో ఆ చుట్టుపక్కల ఉన్న అంటరానివారిలోనూ పూలే తన కృషిని కేంద్రీకరించాడు.ఆర్య దురాక్రమణదారులు స్థానిక రైతాంగాన్ని మోసగించి రైతు రాజైన బలి రాజు పాలనను ఓడించి బానిసలను కావించారు అన్న బహుళ ప్రాచుర్యం పొందిన జానపద కథ సాయంతో, జాతిపరమైన కుల వ్యవస్థ పుట్టుక సిద్ధాంతాన్ని వ్యాఖ్యానించి, సత్యశోధక్ సమాజ్ రైతాంగంతో సంబంధాలు ఏర్పరుచుకుంది.సత్యశోధక్ సమాజ్ బ్రాహ్మణ పురోహితులు చేసే పెళ్లి తంతును తిరస్కరించింది. స్త్రీల కోసం పాఠశాలలను, అనాథలైన స్త్రీలకు ఆశ్రమాన్ని ప్రారంభించింది. విధవలకు గుండ్లు గీయరాదని నిర్ణయించుకున్న మంగళుల సమ్మెకు నాయకత్వం వహించింది. అంటరాని వారి కోసం పాఠశాలలను ప్రారంభించింది. మంచి నీటి బావులను వారికి అందుబాటులోకి తెచ్చింది.పూలె మార్గదర్శకత్వంలో యన్ యం లోఖండే బాంబే జౌళి కార్మికుల మొట్టమొదటి సంస్కరణవాద సంస్థ 'మిల్ హాండ్స్ అసోసియేషన్'ను ఏర్పాటు చేశాడు. రైతాంగంలో ఆధునిక వ్యవసాయ వ్యాప్తి కోసం పూలే కృషి చేశాడు. కాల్వ నీరు ఉపయోగించరాదన్న మూఢ విశ్వాసానికి వ్యతిరేకంగా పోరాడాడు. ఆయనే స్వయంగా, ప్రయోగాత్మకంగా నీటిని సాగుకు ఉపయోగించి ఇతరులకు మార్గదర్శి అయ్యాడు.సహకార సంస్థలను ఏర్పాటు చేయడాన్ని ఆయన హృదయపూర్వకంగా సమర్థించాడు.నిజానికి సత్యశోధక్ సమాజ్ కార్యక్రమంలో అది ఒక ముఖ్యమైన అంశం.మొట్టమొదటిసారి పూలేనే మరాఠీ శూద్ర రైతాంగపు పునరుజ్జీవనానికి ప్రతీకగా శివాజీని ఉపయోగించాడు.మరాఠీ భాషలో విద్యాబోధన కోసం, పాలనా యంత్రాంగంలో వంశపారంపర్య పదవులు రద్దు కోసం ఆయన పోరాడాడు. పూలేకు ప్రజాస్వామిక దృక్పథం మరాఠీ జాతీయవాద అభినివేశం ఉన్నాయి. అవి ఆయన రైతాంగంతో నిలకడగా మైత్రి నెరపడానికి దోహదం చేశాయి.బ్రాహ్మణ వాద ఆధిపత్య కుల భావ జాలానికి వ్యతిరేకంగా జ్యోతి బా పూలే కొనసాగించిన కుల నిర్మూలన పోరాటం పరోక్షంగా వర్గ పోరాటమే ,భూస్వామ్య ,పెట్టుబడి దారి వర్గాలకువ్యతిరేకంగా వర్గ పోరాటాన్ని ,కుల నిర్మూలనా పోరాటాన్ని కొనసాగించిన గొప్ప ఉద్యమ కారుడు జ్యోతిరావు పూలేకు జోహార్లు. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం నాయకుడు బాకీ స్వామి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అట్టకూరి రాములు మైసూర్ స్వామి గిల్క చందు బెజ్జంకి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# లక్ష్మీదేవర కళ్యాణానికి హాజరైన

**-రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా.సూర్య...**

**-పండగ వాతావరణంలా మారిన కళ్యాణ ప్రదేశం...**

**-వివాహ అనంతరం దీవెనలు తీసుకున్న సూర్య...**

**వెంకటాపూర్ నవంబర్28 మన వార్త ప్రతినిధి** వెంకటాపూర్(రామప్ప)మండలంలో నాయకపోడు సంఘాల ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీదేవర కళ్యాణం జరుగగా,,అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా.సూర్య అక్కడికి చేరుకున్న సూర్య ఇలాంటి దేవతల కుల ఆచారాలను ఇప్పటి తరాలకు మరువని గుర్తులుగా ఉంచాలని,గొప్ప కీర్తిని చాటిచెప్పుతూ ముందుకుసాగాలి అని,దేవతల వివాహానికి హాజరవ్వడం,దీవెనలు,ఆశీర్వాదాలు తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని సూర్య అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,మండల నాయకులు,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,సీనియర్ నాయకులు,మహిళా సోదరీమణులు మరియు అనుబంధ సంఘాల నాయకులు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.



# సీఎం పర్యటన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 28( మన వార్తా ప్రతినిధి )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నీ శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ విశ్వవిద్యాలయంలో ని అన్ని విభాగాలను సంబంధిత శాఖల ఇంజనీరింగ్, రోడ్లు-భవనాలు, విద్యుత్, పోలీస్ శాఖ, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, పనుల పురోగతి, భద్రతా చర్యలు, నిర్వహణ వంటి అంశాలపై అధికారుల నుండి వివరణలు కోరారు.శిలాఫలకం ఏర్పాటు, ఆవరణ అభివృద్ధి, అంతర్గత రోడ్ల మరమ్మత్తులు, సందర్శకుల కోసం ఏర్పాటు చేయాల్సిన మార్గదర్శక బోర్డులు, పార్కింగ్ స్థలాలు, స్టేజీ నిర్మాణం, విద్యుత్ సౌకర్యాల తనిఖీ వంటి అంశాలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, లోటుపాట్లు ఏవైనా ఉన్న వెంటనే సరిదిద్దాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రాధాన్యత కలిగినది అని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలి.విశ్వవిద్యాలయం సుందరీకరణలో భాగంగా మొక్కలు నాటడం, ప్రాంగణ పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, శానిటేషన్ ఏర్పాట్లు పూర్తి చేసి, ముఖ్యమంత్రి పర్యటన నాటికి ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.పర్యటన రూట్‌మ్యాప్ తుది రూపు, ట్రాఫిక్ సర్దుబాట్లు, అగ్నిమాపక చర్యలు, వైద్య బృందాల నియామకం, వీఐపి ప్రోటోకాల్ అమలు, వంటి అంశాలపై కూడా కలెక్టర్ ప్రత్యేక సూచనలు చేశారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు ఘనంగా -బహుజనుల రాజ్యాధికారానికి పూలే సిద్ధాంతమే మార్గం

**-ఎస్పీ నాయకులు కురిమెల్ల శంకర్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 28 (మన వార్త ప్రతినిధి )**కొత్తగూడెంనియోజకవర్గంలోని స్థానికబీసీకార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమాన్ని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ కురివెల్ల శంకర్ మాట్లాడుతూ 18వ శతాబ్దంలోనే అణగారిన వర్గాల విద్య, సామాజిక న్యాయం కోసం పోరాడి భారత చరిత్రకు కొత్త దారిచూపిన మహోన్నతుడే మహాత్మ జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం పూలే కలలుగన్న సమానత్వ సమాజమే నిజమైన బహుజన రాజ్యమని, ఆ సిద్ధాంతాల మీదనే మాన్యవర్ కాన్షిరాం స్థాపించిన బహుజన్ సమాజ్ పార్టీ పునాదులు నిలిచాయని తెలిపారు.శంకర్ మాట్లాడుతూ "పూలే చూపిన మార్గం, ఆయన విప్లవాత్మక ఆలోచనలు ఈ దేశంలో అణగారిన వర్గాల సాధికారతకు బలమైన ఆయుధాలు. పూలే కలలుగన్న బహుజన రాజ్యం నిజం కావాలంటే బహుజన సమాజ్ పార్టీ బలోపేతం కావాలి" అని అద్దేవా పెట్టారు.కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ కోడుమూరుసత్యనారాయణవైస్ చైర్మన్ కౌడగాని శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు అంకినీడి ప్రసాద్, మాదా శ్రీరాములు, మిట్టపల్లి సాంబయ్య, బిక్షపతి, మహేష్, చారి తదితరులు పాల్గొన్నారు.అందరూ కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



# కానిపర్తి గ్రామ సర్పంచ్ గా మొదటి నామినేషన్ వేసిన నరేడ్ల సీతారాం రెడ్డి...




**కమలాపూర్ నవంబర్ 28 మన వార్త ప్రతినిధి** కానిపర్తి గ్రామ సర్పంచ్ గా స్నేహ సేవ ఫౌండేషన్ చైర్మన్ నరేడ్ల సీతారాం రెడ్డి శుక్రవారం మొట్టమొదటి నామినేషన్ వేశారు. కానిపర్తి గ్రామంలో స్నేహ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ అనేక సేవలందిస్తున్న యువ నాయకులు నరెడ్ల సీతారామరెడ్డి పేరు తెచ్చుకున్నారు. ప్రజల అభ్యున్నతికి గ్రామ అభివృద్ధికి యువ నాయకులుగా స్వచ్ఛంద సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రజల ఆశీర్వాదం పొందుతూ విజయం సాధించాలని ప్రజలు కోరుకుంటున్నారు. గ్రామ సర్పంచ్ గా విజయం సాధించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపదలో ఆదుకుంటూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని నాకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించి నా విజయానికి కృషి చేయాలని ప్రజలకు విన్నవించుకున్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య

**-పథకాలలో కూడా న్యాయాన్ని అందిస్తామని అన్నారు...**

**వెంకటాపూర్ నవంబర్ 28 మన వార్త ప్రతినిధి** వెంకటాపూర్(రామప్ప)మండలంలోని నర్సాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు-దొడ్డే.పైడయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా వారి కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సహాయాన్ని అందించారు.అలాగే,గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాట్లాడి వచ్చే విడతలలో అయిన ఇల్లును వారికి సాంక్షన్ అయ్యేవిధంగా అవకాశం కల్పిస్తామని అన్నారు.వారికి మరో సహాయంగా మంచి ఆసుపత్రిలో మాట్లాడి,మెరుగైన చికిత్స అందించటానికి తోడ్పడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని జిల్లా,రాష్ట్ర నాయకులు,గ్రామ సీనియర్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముస్తాబాద్ మండలంలో బెల్ట్ షాపులు నడిపిస్తే కఠిన చర్యలు



**-బెల్ట్ షాప్ యజమానులకు వార్నింగ్...**

**-స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్...**

**రాజన్న సిరిసిల్ల, వార్త నవంబర్ 28** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో బెల్టు షాపుల యజమానులకు కౌన్సెలింగ్ ఇచ్చారు, ఈ సందర్భంగా వారు తెలుపుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా విచ్చలవిడిగా అమ్ముతున్నారని అన్నారు, బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు అస్సలు జరపవద్దని ఆదేశించారు. ఒక బెల్ట్ షాపు యజమానిపై కేసు కూడా నమోదైంది. తెలిపారు మండలంలో బెల్ట్ షాపుల యజమానులకు నోటీసులు పంపించడం జరుగుతుందని తెలిపారు,బెల్ట్ షాపులు నిర్వహించి చట్టాన్ని ఉల్లగించద్దని తెలిపారు, ఎవరైనా బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మిన ఎడల రవాణా జరిగిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు, ఎవరైనా అమ్మిన సమాచారం తెలిసిన వారిపై అరెస్టు చేయడం జరుగుతుందని తెలిపారు.

## చెక్ పోస్ట్ ల వద్ద అప్రమత్తంగా ఉంటూ క్షుణ్ణంగా వాహనాలు తనిఖీ చేయాలి

**-ఫాజిల్ నగర్ చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే...**

**వేములవాడ నవంబర్ 28 (మన వార్త )**గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాజిల్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.



తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ వెంకట్రాజం,చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

## ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలి

**-ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ – 28** గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం కోసం అభ్యర్థులు చేసే ఖర్చును పకడ్బందీగా నమోదు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యులు ప్రచారంలో భాగంగా చేసే వ్యయం వివరాల నమోదు పై శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సహాయ వ్యయ



పరిశీలకులకు (ఏ. ఈ. ఓ.)లకు శిక్షణ ఇవ్వగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్, నోడల్ అధికారి శేషాద్రి తో కలిసి మాట్లాడారు.ఎన్నికల్లో వ్యయ పర్యవేక్షణ ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఖర్చు విషయమై రిజిస్టర్లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి సర్పంచ్, వార్డు సభ్యులు ఈ ఎన్నికల వ్యయం కోసం ప్రత్యేక బ్యాంక్ ఖాతా ఓపెన్ చేయాలని, 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వ్యయ పరిమితి రూ. 2,50,000 అని, 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వ్యయ పరిమితి రూ.1,50,000 అని వెల్లడించారు. అలాగే 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ వార్డు అభ్యర్థి వ్యయ పరిమితి రూ. 50,000 అని, 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ వార్డు అభ్యర్థి వ్యయ పరిమితి రూ.30,000 అని తెలిపారు. రూ. 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్ళవద్దని వెల్లడించారు. ప్రతి అభ్యర్థికి సంబంధించిన రిజిస్టర్ నిర్వహించాలని ఆదేశించారు.శిక్షణలో డీపీఓ షరీఫుద్దిన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలి

**-ఆలోచింపచేసేలా, ఆకట్టుకునేలా వివిధ ఎగ్జిబిట్స్...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ – 28** విద్యార్థులు పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో వికసిత్, ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా పాఠశాలల విద్యార్థుల జిల్లాస్థాయి ఇన్ స్పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన, రాజ్య స్థరీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శన (ఆర్ఎస్ బీవీపీ) శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్ ను పరిశీలించి, ఎలా తయారు చేశారు? వాటి వినియోగం, వచ్చే ఫలితాలను




అడిగి తెలుసుకుని, విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు తరగతిలో నేర్చుకున్న పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలని సూచించారు. ప్రయోగాలతోనే ఆ పాఠ్యాంశంపై మంచి అవగాహన వస్తుందని, అది ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. సీవీ రామన్, అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు ప్రణాళిక ప్రకారం ప్రయోగాలు చేసి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.సౌర విద్యుత్, పవన విద్యుత్, థర్మో డైనమిక్స్, కిరణజన్య సంయోగ క్రియ తదితర అంశాలపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. సైన్స్ మ్యూజియం కోసం కావలసిన స్థలం కోసం ప్రతిపాదనలు పంపాలని, వివిధ సైన్స్ పరికరాలపై విద్యార్థులకు అవగాహన వచ్చేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**-ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ – 28** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి



గరిమ అగ్రవాల్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం మొదటి విడత ర్యాండమైజెషన్ ప్రక్రియ ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీపీఓ షరీఫుద్దిన్, ఏవో రాంరెడ్డి, ఈడీఎం శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు: జిల్లా ఎస్పి

**-అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను తప్పక పాటించాలి....**

**వేములవాడ నవంబర్ 28 (మన వార్త )**సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు



ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.మొదటి విడతలో బాగంగా ఎన్నికలు నిర్వహించే గ్రామ పంచాయతీలు,వార్డులకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరిగిందని,నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లను చేయడం జరిగిందని అన్నారు.వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని వట్టెముల , నుకలమర్రి గ్రామలలో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను రూరల్ సి.ఐ,ఎస్.ఐ లతో కలసి పరిశీలించారు.నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిది నిభందన ఉంటుందని, నామినేషన్ సెంటర్ వద్ద బి ఎన్నో ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు.సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ల దాఖల సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ అఫ్ కండక్ట్) ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు.

## ఆర్ ఓ కేంద్రాలు, ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ తనిఖీ చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులు



**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ – 28** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పలు ఆర్ఓ కేంద్రాలు, ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ జిల్లా సాధారణ పరిశీలకులు రవి కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి, వట్టిమల్ల ఆర్ఓ కేంద్రాలు, ఫాజుల్ నగర్ ఎస్ఎస్ టీ, రుద్రంగి ఆర్ఓ, ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. ఆయా ఆర్ ఓ కేంద్రాల్లో నామినేషన్లు, హెల్ప్ డెస్క్ ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ల్లో రికార్డ్స్ తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు భారతి, ఎంపీడీఓ లు నటరాజ్, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీలలో గెలుపొందిన మోడల్ పాఠశాల విద్యార్థులు...



**చిన్న శంకరంపేట నవంబర్ 28( మన వార్త ప్రతినిధి )** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నర్సాపూర్ లయన్స్ క్లబ్ లో జరిగిన చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీలలో చిన్న శంకరంపేట మండల కేంద్రానికి తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు, మొత్తం 27 పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనడం జరిగింది, ఈ పోటీలలో పదవ తరగతి విద్యార్థి శ్రీవల్లి, 9వ తరగతి విద్యార్థిని చైతన్య తేజ, 8వ తరగతి విద్యార్థిని మాధవి పాల్గొని మూడో స్థానం సాధించారు. విద్యార్థులు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శివంపేట ఎంఈఓ నరసింహారెడ్డి నరసాపూర్ లయన్స్ క్లబ్ సభ్యుల చేతుల మీదుగా మెమెంటో ప్రశంస పత్రాలను అందజేశారు, విజయం సాధించినందుకు పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## వైద్యులను సన్మానించిన పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ గొడుగు తిరుపతి...



**ఇల్లంతకుంట,నవంబర్ 28 (మన వార్త ప్రతినిధి)**ఇల్లంతకుంట మండల కేంద్రంలో నూతనంగా సేవలు ప్రారంభించిన పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ వీరేష్,దంత వైద్యురాలు డాక్టర్ స్నేహతో పాటు,మండలంలో దాదాపు 35 సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ వస్తున్న డాక్టర్ వెన్నమనేని జగన్ మోహన్ రావును పీఏసీఎస్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి శుక్రవారం శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గొడుగు తిరుపతి మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని చిన్నపిల్లల వైద్యానికి ప్రజలు సిరిసిల్ల,కరీంనగర్ కు వెళ్లాల్సి రావడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయని,ఆ పరిస్థితిని గుర్తించి సీనియర్ వైద్యుడు జగన్ మోహన్ రావు మండల ప్రజల కష్టాలు అర్థం చేసుకుని ఇక్కడే వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చిన తీరు అభినందనీయమని తెలిపారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ నూతన కార్యవర్గం ఏర్పాటు...




**నార్సింగి నవంబర్ 28 ( మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నార్సింగి మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు గా తీగుళ్ల స్వామి, నాగవేందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షుడు స్వామి కార్యవర్గం మాట్లాడుతూ తమ పై నమ్మకం ఉంచి తమకు ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల న్యాయబద్ధమైన హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని, అందరూ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు సంతోష్, జెట్టి మల్లేశం, రాజశేఖర్, బండి నరేష్ గౌడ్, యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి...

**-తహసిల్దార్ గ్రేస్ బాయ్...**

**నార్సింగి నవంబర్ 28 ( మన వార్త ప్రతినిధి )**నార్సింగి మండల పరిధిలోని మూడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వడ్ల కొనుగోలు పూర్తి అయ్యాయని తహసీల్దార్ గ్రేస్ బాయి తెలిపారు.



ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 6 కొనుగోలు కేంద్రాలలో నర్సంపల్లి, పెద్ద తండా, జప్తి శివునూరు లలో వడ్ల కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యిందని మిగతా కొనుగోలు కేంద్రాలలో కూడా ఒక వారం రోజులలో కొనుగోళ్లు పూర్తి అవుతాయాని అన్నారు. ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 6 కొనుగోలు కేంద్రాలలో శుక్రవారం సాయంత్రం వరకు 39 రైతుల నుంచి 3022 బస్తాలలో 120.88 టన్నుల సన్న రకం వరి ధాన్యం సేకరించడం జరిగిందని తెలిపారు. 761 రైతుల నుంచి 78,353 బస్తాలలో 3134.12 టన్నుల దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేశారని తెలిపారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఒకటి, జప్తి శివునూరులో ఒకటి మొత్తం రెండు కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం సేకరించారని అన్నారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 29మంది రైతుల నుంచి 3,800 సంచులలో 931.76 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం, 723 రైతులకు చెందిన 69,629 సంచులలో 2,785.16 క్వింటాళ్ల దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేశారని తెలిపారు. ఫార్మర్ ప్రొడక్షన్ కంపెనీ (ఎఫ్.పీ.సీ) వారు మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి 91 రైతుల నుంచి 7,402 సంచులలో 2,960.8 క్వింటాళ్ల సన్న రకం, 413 రైతుల నుంచి 36,038 బస్తాలలో 14,415.2 క్వింటాళ్ల దొడ్డు రకం ధాన్యం సేకరించారని తెలిపారు. మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల నుంచి రైతులకు ఎలాంటి ఇబ్బందుకు కలగకుండా వరి ధాన్యం సేకరణ జరుగుతుందని, బిల్లులు కూడా సకాలం లోనే రైతుల ఖాతాలలో జమ అవుతున్నాయని, సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన విధంగా 500 రూపాయల బోనస్ కూడా ఇస్తున్నారని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందుకు కలగకుండా ధాన్యం సేకరణ పూర్తిగా జరుగుతుందని, రైతుల ఆందోళన పడాల్సిన అవసరం లేదని తహసీల్దార్ గ్రేస్ బాయి అన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించండి...

**-పంచాయతీ ఇంచార్జ్ ఈవో అంజిరెడ్డి...**

**నార్సింగి నవంబర్ 28 ( మన వార్త ప్రతినిధి)**ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని నార్సింగి ఇన్చార్జి ఈఓ అంజి రెడ్డి అన్నారు. నార్సింగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈఓ మాట్లాడుతూ బకాయిలు ఉన్న వారు ఇంటి పన్నులను వెంటనే చెల్లించాలని, గ్రామాభివృద్ధి కోసం ఆ నిధులు ఉపయోగపడతాయని అన్నారు. పంచాయతీ పరిధిలోని వాణిజ్య సముదాయాల లైసెన్స్ రెన్యువల్ చేసుకోని వారు పంచాయతీ కార్యాలయంలో నిర్దేశిత రుసుము చెల్లించి తమ వ్యాపార లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. జరగబోయే స్థానిక ఎన్నికలలో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు పంచాయతీకి ఏమైనా బకాయి ఉంటే వెంటనే చెల్లించి నో డ్యూ సర్టిఫికెట్ పొందాలని, ఎన్నికల కోసం ఏదేని బ్యాంకు లో గానీ, పోస్ట్ ఆఫీస్ లో గానీ కొత్తగా ఖాతా ను తెరుచుకోవాలని, సంబంధిత బ్యాంక్ ఖాతా జిరాక్స్ ప్రతులు నామినేషన్ పత్రాలతో సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. తాము గ్రామ అభివృధి కి కట్టుబడి ఉన్నామని, ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఇంచార్జి ఈఓ అంజి రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే 135 వర్ధంతి వేడుకలు...

**రామాయంపేట నవంబర్ 28 ( మన వార్త ప్రతినిధి )**మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం జ్యోతిబాపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆరు సంవత్సరాల క్రితం పూలే దంపతుల విగ్రహాలను ప్రతిష్ఠించిన ఘనత పోచమ్మల అశ్విని శ్రీనివాస్ దంపతులకే దక్కిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పాతూరి రాజు, బీసీ సంఘం గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారం, రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యం గుర్తుచేశారు. రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యం గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారం పోచమ్మ అశ్విని శ్రీనివాస్ లు మాట్లాడుతూ పూలే దంపతులు సమానత్వం, విద్యా హక్కు, మహిళా సాధికారత కోసం చేసిన కృషి దేశానికి చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. వారి ఆశయాలను అనుసరించడం ద్వారా సమాజంలో శాశ్వత మార్పు సాధ్యమని తెలిపారు. ఈ,కార్యక్రమానికి బీసీ సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ భూమ కిషన్, అల్లాడి వెంకటేష్, పోచమ్మల గణేష్, ఎమ్మార్పీఎస్ నాయకుడు పాతూరి రాజు, లద్ద నరసింహులు తదితరులు హాజరయ్యారు. పూలే దంపతుల సేవలను స్మరించుకుంటూ, వారి సిద్ధాంతాలను ప్రజలు ఆచరణలో పెట్టాలని నాయకులు పిలుపునిచ్చారు.



## ఆదరించి ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**-నామినేషన్ దాఖలు చేసిన అడ్డూరి రమేష్...**

**ఎల్కతుర్తి నవంబర్ 28 మనవార్త ప్రతినిధి**ఎల్కతుర్తి మండలం లోని చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి రమేష్ శుక్రవారం రోజున గ్రామ సర్పంచి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటును రమేష్ తెలిపారు గ్రామంలో నూతన లైబ్రరీ, సీసీ రోడ్ల విస్తరణ, పూర్తిస్థాయి డ్రైనేజీ వ్యవస్థ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి వంటి పలు ప్రాధాన్య కార్యక్రమాలను ప్రత్యేక దృష్టితో అమలు చేస్తామని చెప్పారు. గ్రామ ప్రజల అవసరాలను ముందుంచి అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ, ఏనాడు లేని విధంగా చింతలపల్లి ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో శుద్ధి చేసిన తాగునీటి సరఫరా, ఎల్ఇడి వీధి దీపాల ఏర్పాటు పల్లెప్రగతి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం స్వచ్ఛ గ్రామం హరిత గ్రామం లక్ష్యాలతో విస్తృతంగా చెట్ల నాటడం వంటి కార్యక్రమాలను చేపడతామన్నారు.గ్రామంలో యువత కోసం క్రీడా సదుపాయాలు మహిళల కోసం స్వయం సహాయక సంఘాల బలోపేతం వృద్ధులు మరియు వికలాంగులకు ప్రత్యేక సంక్షేమ చర్యలు అమలు చేస్తామని కూడా తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నింటికి హుస్నాబాద్ శాసనసభ్యులు రాష్ట్ర బీసీ మరియు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహకారంతో అందిస్తానని నమ్మకం వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సత్ఫలితాలు సాధిస్తానని రమేష్ పేర్కొన్నారు.



## ప్రభుత్వప్రైవేటు ఆసుపత్రి స్కానింగ్ కేంద్రాలలో ఫారం ఎఫ్ తప్పనిసరి అందజేయాలి


**-జిల్లా ఆరోగ్యశాఖ వైద్య అధికారి ఎస్ రజిత...**

**-లేనియెడల కఠిన చర్యలు తీసుకోబడును...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 28** రాజన్న సిరిసిల్ల జిల్లా: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా పిసిపిఎన్డిటి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 27 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ నమోదు చేయబడినవని, తెలిపారు, ప్రతి నెల 8 స్కానింగ్ కేంద్రాలు తనిఖీ చేస్తున్నామని తెలిపారు,గర్భస్థ శిశులింగ నిర్ధారణ నేరమని, ఉల్లంఘనకు పాల్పడిన 3 సంవత్సరాల జైలు శిక్షతోపాటు 10,000 రూపాయల జరిమానా విధిస్తామని తెలిపారు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులకు, రేడియాలజిస్ట్ లను హెచ్చరించారు,ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రి స్కానింగ్ కేంద్రాలలో ఫారం ఎఫ్ తప్పనిసరిగా నింపి, వైద్య ఆరోగ్యశాఖ ఈ కార్యాలయమున కు ప్రతి నెల5 తేదీన పంపించవలసిందిగా, తెలిపారు, లేనియెడల పి సి పి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించినారు. ఈ సమావేశంలో డాక్టర్ అనిత, ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎన్జీవో ప్రెసిడెంట్ చింతోజు భాస్కర్, అరవింద్ పాల్గొన్నారు.




## తొండల గోపవరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన షేక్ కన్నం సాహెబ్



**మధిర నవంబర్28( మన వార్త ):**తండలో గోపారం గ్రామపంచాయతీలో రెండవ రోజు నామినేషన్ లో భాగంగా సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున షేక్ కన్నం నామినేషన్ దాఖలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డి వాసిరెడ్డి రవికుమార్ చేబ్రోలు కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిళ్ళ వీర వెంకయ్య కాశీబోయిన శేషు కుమార్ వేల్పుల సత్యనారాయణ వేల్పుల సాంబయ్య కాశి బోయిన నరసింహారావు వేల్పుల ప్రవీణ్ కాశి బోయిన రామకృష్ణ పింగళి శ్రీనివాసరెడ్డి సుంకర రామారావు చేబ్రోలు నారాయణ షేక్ ఉద్దండు షేక్ బికార్ సాహెబ్ షేక్ నాగులు మీరా షేక్ నాగుల భాష చేబ్రోలు సాంబయ్య తలుపుల బిక్షమయ్య మేడేపల్లి శివకృష్ణ బొబ్బిళ్ళ రాంబాబు మేడేపల్లి మాధవరావు పగడాల సురేష్ మామిళ్ళ నరేష్ పెసరమల్లి వెంకటేశ్వర్లు ఉప్పెల్లి కుమార్ కాశి బోయిన సీతయ్య బాబు చేబ్రోలు హనుమంతరావు చేబ్రోలు అనిల్ చేబ్రోలు చంద్రశేఖర్ చేబ్రోలు

## అల్వాల్ సర్కిల్‌లో ఫాదర్ బాలయ్య నగర్‌లో 35.5 లక్షల సీసీ రోడ్డు పనుల ప్రారంభం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, నవంబర్ 28 మన వార్త :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని ఫాదర్ బాలయ్య నగర్‌లో సంవత్సరాలుగా నిలిచిపోయిన రోడ్డు సమస్యలు చివరకు పరిష్కార దిశగా సాగుతున్నాయి. స్థానిక ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూసిన సీసీ రోడ్ పనులకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. అయాన్ డిజిటల్ జోన్ వెనుక భాగాన ఉన్న ఈ ప్రాంతం భౌగోళికంగా అత్యల్ప ఎత్తులో ఉండటంతో, ఎప్పుడైనా భారీ వర్షాలు కురిసినా వెంటనే మురికినీరు చేరి రోడ్డు పూర్తిగా దెబ్బతినేది. దశాబ్దానికి పైగా ప్రజలు తీవ్రజిహెచ్ఎంసి ఇబ్బందులు పడుతున్న ఈ సమస్యను పరిష్కరించేందుకు జిహెచ్ఎంసి చివరకు ముందుకు వచ్చింది. 35.5 లక్షల వ్యయంతో కొత్త సీసీ రోడ్డు మంజూరు కావడం స్థానికులకు పెద్ద ఊరటను కలిగించింది. కొత్త రోడ్డుతో రాకపోకలు సులభతరమవడమే కాకుండా, కాలనీ అభివృద్ధికి కూడా ఇది కీలకంగా మారనున్నట్టు అధికారులు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ పనులు ప్రారంభం కావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. వాసవి కన్యకా పరమేశ్వరి నగేశ్వర ఆలయం వద్ద సమస్యల సమీక్ష తరువాత కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ లప్పం ఫ్యాక్టరీ రోడ్డుకు సమీపంలోని వాసవి కన్యకా పరమేశ్వరి నగేశ్వర ఆలయం ప్రాంతాన్ని సందర్శించి సీసీ రోడ్డు మరియు డ్రైనేజ్ సమస్యలను పరిశీలించారు. శ్రీ సాయి సూర్య ఎన్‌క్లేవ్ ఫేజ్%–%2 నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా నేరుగా విన్నారు. కాలనీ పార్క్ ప్రాంతంలో కాంపౌండ్ వాల్ నిర్మాణం, తాగునీటి కోసం బోర్‌వెల్ ఏర్పాటు, డ్రైనేజ్ లైన్ల అప్‌గ్రేడేషన్ వంటి అనేక అభ్యర్థనలు స్థానికులు వెల్లడించగా, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకుజిహెచ్ఎంసి జిహెచ్ఎంసి తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కాలనీలో దశాబ్దాలుగా నిలిచిపోయిన రోడ్డులు, వర్షాల్లో ముంచెత్తే నీరు, డ్రైనేజ్ తిరుగు సమస్యలు ఇలా ఎన్నో సమస్యలకు ఈ చర్యలు ఉపశమనంగా మారనున్నాయని ప్రజలు తెలిపారు. ప్రజా వినతులపై స్పందిస్తూ అభివృద్ధి పనులు వేగవంతం చేయడం పట్ల నివాసితులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలకు కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి, సురేష్, రాయపురెడ్డి, ఆర్నాల్డ్ డేవిడ్, శ్రీనిధి, నిఖిల్ రెడ్డి, కావ్య, ఎం.ఎస్. రెడ్డి, ఆంథోని దాస్, చినాపువ్వు రెడ్డి, ఆరోక్యం, మహేందర్ రెడ్డి, కవిత, మూర్తి, సుకుమార్, వర్మ, గోవింద రాఖు, శంకర్ తదితరులు హాజరయ్యారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, సంపత్ యాదవ్, స్వామి, నవీన్ యాదవ్, దేవా, సందీప్, వెంకట్ తదితరులు పాల్గొని ఆభినందనలు తెలిపారు.



## బాల్యవివాహ నిర్మూలనకు 100 రోజుల చైతన్య కార్యక్రమాలు

**దుమ్ముగూడెం, నవంబర్ 28. ( మన వార్త ప్రతినిధి).** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామంలో బాల్యవివాహాల నిర్మూలనకు 100 రోజుల చైతన్య కార్యాచరణ ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాను బాల్యవివాహ రహిత, బాలల స్నేహపూరిత జిల్లాగా తీర్చిదిడాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పిలుపునిచ్చారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాలల చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. జిల్లా బాలల సంక్షేమ శాఖ సిబ్బంది లత, విమెన్ హబ్ కోఆర్డినేటర్ సంతోష్ రూప మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి భాగస్వామిగా 2030 లోపు బాల్యవివాహాలను సమూలంగా నిర్మూలన దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమములు చేస్తుంది అని తెలియజేసారు. ఇందులో భాగంగా దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామంలో అంగనవాడి కార్యకర్తలకు బాల్య వివాహాలు, బాలలపై జరిగే వేధింపులు, బాలల హక్కుల గురించి అవగాహన కల్పించారు. గంగోలు ప్రజలు, యువత, అధికారుల సమన్వయంతో ఈ లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు. చట్టాలు గురించి తెలియజేస్తూ బాల్యవివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాల లోపు పెళ్లి చేస్తే రూ.1 లక్ష జరిమానా, 2 సంవత్సరాల జైలు అని తెలియజేస్తూ, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు గురించి వివరించారు. బాల్య వివాహం వలన బాలల హక్కులతో పాటు తల్లిపిల్లల మరణాలు పెరుగుతాయని, బాలలు వారి హక్కులు కోల్పోతారని ఐసిడిఎస్ సూపరవైజర్ రాజేశ్వరి తెలియజేసారు. ఎటువంటి ఆపదలో బాలలు ఉన్నాను చైల్డ్ లైన్ 1098కు సంప్రదించాలి ఇది ఉచిత ఫోన్ సౌకర్యం అని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఎఫర్ట్ సంస్థ సభ్యులు గోపి మరియు లావణ్య మాట్లాడుతూ ఎఫర్ట్ సంస్థ ఈ ప్రాతంలో పౌష్టికాహారం, వైద్యం అంశాలగురించి పని చేస్తున్నది అని, తెలియజేసారు. ఈ చైతన్య కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపెరవైజర్ రాజేశ్వరి, డిసిపియు సిబ్బంది లత, విమెన్ హబ్ సంతోష రూప, ఎఫర్ట్ సిబ్బంది గోపి, లావణ్య మరియు అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## మధిర మండలంలో రెండో రోజు 27 నామినేషన్లు దాఖలు



**మధిర,నవంబర్ 28( మన వార్త):**తొలి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ పర్వం రెండవ రోజు శుక్రవారం కొనసాగింది.మధిర మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో 27 నామినేషన్లు దాఖలైనట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి బి.వెంకటేశ్వర్లు తెలిపారు.నామినేషన్ దాఖలైన గ్రామాలు మల్లారం 2,సిరిపురం 3,ఆత్కూర్ 4,వెంకటాపురం 1, దెందుకూరు 2,మహాదేవపురం1,తొండల గోపవరం1,మాటూరు1, కాజీపురం 2,బయ్యారం 2 చిలుకూరు 2 రాయపట్నం 2, నక్కలగరుబు 1,ఖమ్మంపాడు 1,నాగవరప్పాడు 2 చొప్పున గ్రామపంచాయతీల సర్పంచులకు నామినేషన్ దాఖలు అయ్యాయి.

## జ్యోతిరావు పూలే 135వ వర్ధంతికి ఘన నివాళి...



**ఇల్లంతకుంట,నవంబర్ 28 ( మన వార్త ప్రతినిధి )**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్యం రాకముందే వందేళ్ల క్రితమే వర్ణ,కుల,లింగ వివక్షలకు వ్యతిరేకంగా గళమెత్తి ప్రజలను చైతన్యపరిచిన దార్శనికుడిగా మహాత్మ జ్యోతిరావు పూలే నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం,మాజీ మండల అధ్యక్షుడు నాగ సముద్రాల సంతోష్,జిల్లా నాయకులు మామిడి హరీష్,మండల నాయకులు కాట్నపెల్లి రవీందర్ రెడ్డి,పినికాశి అనిల్,బూత్ అధ్యక్షుడు పిల్లి గోపాల్,గడ్డం కొండల్ రెడ్డి,కార్యకర్తలు పిల్లి బాలయ్య,అంతగిరి అరవింద్‌తో పాటు ఇతర బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిసెంబరు 13న హైదరాబాద్‌లో మెస్సీ సందడి...



**-నగరానికి అంతర్జాతీయ క్రీడా వెలుగు...**

**హైదరాబాద్,** ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ త్వరలో హైదరాబాద్‌లో అడుగుపెట్టబోతున్నాడు. డిసెంబరు 13న నగరానికి రానున్న అతను, ఫుట్‌బాల్ ప్రేమికులతో కలిసి ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొననున్నట్లు సమాచారం. అర్జెంటీనా జట్టు తరఫున ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించిన మెస్సీ భారతదేశంలో పర్యటించనున్న క్రమంలో హైదరాబాద్‌ను కూడా తన పర్యటనలో చేర్చడంతో నగరంలో క్రీడాభిమానుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.ఇటీవల తన సామాజిక మాధ్యమ వేదికలో మెస్సీ ఈ విషయాన్ని ధృవీకరించడంతో అభిమానుల్లో ఆనందోత్సాహాలు మొదలయ్యాయి. భారత్‌లో తనకు లభిస్తున్న అపూర్వ ప్రేమాభిమానాల పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కోల్‌కతా, ముంబై, ఢిల్లీ నగరాలతో పాటు హైదరాబాద్‌లో కూడా ప్రజల మధ్యకు వచ్చి వారితో మమేకం కానున్నానని పేర్కొన్నారు. డిసెంబరు 13 సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు నగరంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసే కార్యక్రమానికి ఆయన హాజరుకానున్నారు.మరోవైపు మెస్సీ రాకను స్వాగతిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. హైదరాబాద్ ఫుట్‌బాల్ ప్రేమికులకు ఇది మరిచిపోలేని క్షణమని పేర్కొన్నారు. నగరానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపును తీసుకువచ్చే ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఇప్పటికే నగరంలోని వివిధ వర్గాలు, యువత, క్రీడాభిమానులు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని కోరుతున్నారు.ప్రపంచ క్రీడారంగంలో మెస్సీకి ఉన్న అభిమాన గణం దృష్ట్యా హైదరాబాద్‌లో నిర్వహించే ఈ కార్యక్రమం చారిత్రాత్మకంగా మారుతుందని క్రీడావర్గాలు అభిప్రాయపడుతున్నాయి. నగరానికి అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చిపెట్టే ఈ సందర్శనతో యువతలో క్రీడల పట్ల మరింత ఆసక్తి పెరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు.

## వరల్డ్ కప్‌లో రో-కో తప్పనిసరిగా ఉండాలే అన్న మోర్కెల్


వచ్చే వన్డే ప్రపంచకప్ సన్నద్ధతలో ఉన్న భారత క్రికెట్ దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను తప్పనిసరిగా ఆడించాల్సిందేనని టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అనుభవం, నాణ్యత, మ్యాచ్ పరిస్థితులను అర్థం చేసుకునే సామర్థ్యం ఈ ఇద్దరిలో అపారం అని ఆయన చెప్పాడు. వారి ఆటతీరు ప్రత్యర్థులకు ఎప్పుడూ సవాలే అవుతుందని, అనేకసార్లు వీరికి బౌలింగ్ చేస్తూ నిద్రలేని రాత్రులు గడపాల్సి వచ్చేదని గుర్తు చేసుకున్నాడు. కొద్దికాలం క్రితం స్వదేశంలో దక్షిణాఫ్రికా టెస్ట్ సిరీస్‌లో నిరాశ ఎదురైన టీమిండియా, ఇప్పుడు వన్డేల్లో ప్రతిష్టను నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో మోర్కెల్ మాట్లాడుతూ కోహ్లీ, రోహిత్‌తో ఆడిన అనుభవం తన కెరీర్‌లో ప్రత్యేకమైందని, వారి బ్యాటింగ్ తనకు ఎన్నడూ సులభం కాలేదని చెప్పాడు. రో-కో ఉన్నప్పుడు ఎదురు జట్టుకు ఎంత ఒత్తిడి పెరుగుతుందో అందరికీ తెలుసు అని వ్యాఖ్యానించాడు. రాబోయే ప్రపంచకప్‌లో వీరి అనుభవం జట్టుకు బలమవుతుందని, ఫిట్‌నెస్, ఫారమ్ నిలకడగా ఉంటే స్క్వాడ్‌లో వీరి స్థానంపై సందేహం లేదని స్పష్టం చేశాడు.

పత్రికా ప్రకటన

**CHANGE OF NAME**

I MOHAMMED VAJID, S/O MOHAMMED RAHAMATH ALI, AGE : 52yrs ,Occupation: Electrician, R/o , H.No : 2-6-10/2,DURGA COLONY, JAMMIKUNTA Mandal, KARIMNAGAR Dist,Pin Code: 505122.THAT I HAVE CHANGED MY NAME FROM MOHAMMED VAJID TO MOHAMMED JURAVAR ALI Should be considered for all the records and Transactions.

## రెండో టెస్టుకూ కమిన్స్ దూరం స్మిత్‌కే సారథ్యం...



**బ్రిస్బేన్,** యాషెస్ సిరీస్‌లో అదిరే ఆరంభంతో ఇంగ్లండ్‌పై పైచేయి సాధించిన ఆస్ట్రేలియా రెండో టెస్టులోనూ అదే జోరును కొనసాగించాలని చూస్తోంది. సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో 1-0 ఆధిక్యం సాధించిన కంగారూ జట్టు, బ్రిస్బేన్ గబ్బా వేదికగా జరిగే రెండో టెస్టుకు సన్నద్ధమైంది. అయితే ఈ కీలక పోరుకు ముందే ఆస్ట్రేలియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌తో పాటు ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ ఇంకా పూర్తి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో ఈ మ్యాచ్‌కు దూరమయ్యారు. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో కమిన్స్, హేజిల్‌వుడ్ లేకపోయినా ఆసీస్ ఆటగాళ్లు అద్భుతంగా రాణించారు. మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్‌లు ఇంగ్లండ్ బ్యాటింగ్‌ను నిలువరించడంతో ప్రత్యర్థి జట్టు రెండో రోజే ఆలౌట్‌గా నిలిచింది. ముఖ్యంగా ట్రావిస్ హెడ్ ఆడిన విధ్వంసక శతకం మ్యాచ్‌ను తొందరగా ముగించడంలో కీలక పాత్ర పోషించింది. ఇక రెండో మ్యాచ్‌లో కూడా జట్టుకు నాయకత్వం వహించే బాధ్యతను స్టీవ్ స్మిత్‌కి అప్పగించారు. మొదటి టెస్టులో సారథిగా వ్యవహరించిన ఆయన అదే కొనసాగించనున్నాడు. కమిన్స్ మ్యాచ్‌కు దూరమైనప్పటికీ జట్టుతోనే ఉండి సాధన కొనసాగించనున్నట్టు క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. మరోవైపు తొలి మ్యాచ్‌లో వెన్నునొప్పితో ఇబ్బంది పడ్డ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా కూడా రెండో టెస్టు స్క్వాడ్‌లోనే కొనసాగుతున్నాడు. అతని ఫిట్‌నెస్‌పై జట్టు మేనేజ్‌మెంట్ నిశితంగా పరిశీలిస్తోంది. డిసెంబర్ 3 నుంచి గబ్బాలో మొదలయ్యే ఈ మ్యాచ్‌లో కూడా ఆస్ట్రేలియా విజయం సాధిస్తే సిరీస్‌పై పట్టు మరింత బలపడనుంది. ఈ రెండో టెస్టుకు ఎంపికైన ఆస్ట్రేలియా జట్టులో స్టీవ్ స్మిత్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, స్కాట్ బొలాండ్, అలెక్స్ క్యారీ, బ్రెండన్ డొగెటే, కామెరూన్ గ్రీన్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబూషేన్, నాథన్ లియాన్, మైఖేల్ నాసిర్, మిచెల్ స్టార్క్, జేక్ వెదర్‌లాండ్, బ్యూ వెబ్‌స్టర్ ఉన్నారు. ప్రధాన పేసర్లు లేకున్నా కూడా ఆసీస్ బలమైన జట్టుగానే బరిలోకి దిగుతుండటంతో బ్రిస్బేన్ టెస్టు మరింత ఉత్కంఠగా సాగనుందని క్రికెట్ అభిమానులు భావిస్తున్నారు.

# ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాచలం, నవంబర్ 28. ( మన వార్త ప్రతినిధి)**భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో డిసెంబర్ 29న నిర్వహించనున్న తెప్పోత్సవం, 30న జరగనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఆ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం ప్రత్యక్షంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. ఉత్తర ద్వారం, కళ్యాణ మండపం, అధ్యయన వేదిక, క్యూ లైన్‌లు, భక్తుల కోసం సెక్టార్ వారీ ఏర్పాట్లు తదితర అంశాలపై దేవస్థానం అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. మిథిలా స్టేడియం ఉత్తర ద్వారం ప్రాంతంలో క్యూ లైన్‌లు, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, భద్రతా బలగాల మోహరింపు, త్రాగునీరు, వైద్య సేవలు, శానిటేషన్, మొబైల్ టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సూచనలు ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల కోసం ప్రత్యేక రెస్క్యూ టీములను సిద్ధంగా ఉంచాలని, వైద్య విభాగం 24 గంటలు అంబులెన్సులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇంజినీరింగ్ విభాగం అధికారులు ఉత్తర ద్వారం వద్ద బారికేడింగ్, క్యూ లైన్ కవర్‌లు, లైటింగ్, సీసీ కెమెరాలు, సమాచార ప్యానెల్స్ వంటి ఏర్పాట్ల పురోగతిని వివరించారు. భద్రతా విభాగాలు, దేవస్థానం విజిలెన్స్ మరియు శానిటరీ సిబ్బంది అంతరంగ సహకారంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెస్టింగ్ పాయింట్లు, మెడికల్ క్యాంపులు వంటివి సక్రమంగా ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని, ఎక్కువ రద్దీ ఉన్న సమయాల్లో అదనపు వాలంటీర్లు, సిబ్బంది మోహరించాలని సూచించారు. దేవస్థానం పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వలె మౌలిక సదుపాయాలు కూడా పంచాయతీ శాఖతో చక్కగా సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని విభాగాలు నిర్లక్ష్యం లేకుండా, భక్తుల సౌకర్యాన్ని భావిస్తూ అత్యుత్తమ ఏర్పాట్లను నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.దామోదర్ రావు, ఇంజినీరింగ్ విభాగం ఈఈ వి. రవీంద్రనాథ్ తదితర అధికారులూ పాల్గొన్నారు.



# సిద్దిరెడ్డి నీ కోల్పోవడం పార్టీ కి తీరని లోటు



**-మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి,..**

**చిన్న శంకరం పేట నవంబర్ 28 ( మన వార్త ప్రతినిధి )**చిన్న శంకరంపేట మండలం జంగరాయి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ మినుపురి సిద్దిరెడ్డి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే, ఈరోజు దశదినకర్మలో మెదక్ మాజీ ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి లు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, మాజీ ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి .లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ది రెడ్డి అందరితో కలిసిమెలిసి ఉండేవాడన, ఆయన మృతి పార్టీకి తీరని లోటని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు తాజా మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# క్వింటాల్ పత్తి గరిష్ట ధర రూ 7200 పలికింది



**జమ్మికుంట,నవంబర్ 28( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తికి శుక్రవారం రూ 7,200 పలికింది. 64 వాహనాలలో 602 క్వింటాల పత్తిని రైతులు అమ్మకానికి తీసుకువచ్చారు. మోడల్ ధర రూ 7000, కనిష్ట ధర రూ. 6200 పలికింది. సంచులలో పత్తిని ఐదుగురు రైతులు 11 క్వింటాలు విక్రయానికి తీసుకొని వచ్చారు. గరిష్ఠ ధర రూ 6,600, మోడల్ ధర రూ 6000,కనిష్ట ధర రూ 5500 కు వ్యాపారులు కొనుగోలు చేశారు. కొనుగోళ్లను మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్నా సదానందం,ఇన్చార్జి కార్యదర్శి రాజా పరిశీలించారు.

# మేడ్చల్‌లో సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్ కార్యాలయాల ఏర్పాటు పరిశీలన



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, నవంబర్ 29, మనవార్త.** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని మేడ్చల్‌లో సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్ కార్యాలయాలను జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో చేపట్టిన పరిశీలన కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ సంబంధిత అధికారులతో సమావేశమై మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన,వేగవంతమైన సేవలు అందేలా కార్యాలయాల ఏర్పాటులో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా సాధారణ ప్రజలు ఒకేచోట అన్ని ప్రభుత్వ సేవలు పొందే విధంగా కార్యాలయాల రూపకల్పన అవసరమని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యులు, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రమణ రెడ్డి,వర్ధా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ రమేష్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లైసెన్స్ గల తుపాకులు పోలీస్ స్టేషన్లో డిపాజిట్ చేయాలి




**బెజ్జంకి, నవంబర్ 28( మన వార్త రిపోర్టర్)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి ఎస్సై సౌజన్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఎవరు కూడా 50,000 కన్నా ఎక్కువ నగదు తీసుకెళ్లొద్దని అత్యవసరమైన తీసుకెళ్తే వాటికి సంబంధించిన సరైన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని,తుపాకులు వంటి ఆయుధాలు కలిగిన వారు వెంటనే పోలీస్ స్టేషన్లో డిపాజిట్ చేయాలని, ఎన్నికల కోడ్ పూర్తయిన తర్వాత తిరిగి నిబంధనల ప్రకారం తీసుకొని వెళ్లవచ్చు సూచించారు. ఎన్నికల కోడ్ కోడ్ ముగిసాక అలాగే ఊరేగింపులు, సమావేశాలకు పోలీసుల నుండి ముందస్తు అనుమతి తప్పక తీసుకోవాలని,ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ధోనీ ఇంటికి టీమిండియా ఆటగాళ్లు ఎందుకంటే?



**రాంచీ,** సౌతాఫ్రికాతో జరగనున్న మూడు వన్డేల సిరీస్ నేపథ్యంలో రాంచీ చేరుకున్న భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఇంటికి వెళ్లాడు. కోహ్లీతో పాటు రిషభ్ పంత్, రుతురాజ్ గైక్వాడ్‌లను కూడా ధోనీ తన నివాసానికి విందుకు ఆహ్వానించినట్లు సమాచారం. వీరి భేటీపై అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. భారత క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ భాగస్వామ్యాల్లో ఒకటిగా భావించే ధోనీ కోహ్లీ జోడీ మరోసారి కలిసిన క్షణాలు అభిమానులకు పండుగలా మారాయి. విందు అనంతరం కోహ్లీని ధోనీ స్వయంగా తన కారులో హోటల్ వరకు దించి వెళ్లినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వేగంగా వైరల్ అయ్యాయి. నవంబర్ 30 నుంచి రాంచీలో సౌతాఫ్రికాతో ప్రారంభమయ్యే వన్డే సిరీస్‌కు ముందే కోహ్లీ లండన్ నుంచి భారత్‌కు చేరుకున్నాడు. ఈ సందర్భంగా పంత్, గైక్వాడ్‌లతో కలిసి ధోనీ ఇంటికి వెళ్లినట్లు వర్గాలు వెల్లడించాయి. ఈ సిరీస్ కోహ్లీకి చాలా కీలకమైనదిగా మారింది. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైన అతడు, మూడో వన్డేలో ఫామ్‌లోకి వచ్చాడు. అయితే సౌతాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో టీమిండియా ఎదుర్కొన్న ఘోర పరాభవం తర్వాత కోహ్లీ, ధోనీ భేటీపై కూడా విశేష చర్చ జరుగుతోంది. అనుభవజ్ఞుడైన ధోనీతో గడిపిన ఈ సమయం జట్టుకు, ముఖ్యంగా యువ ఆటగాళ్లకు మానసిక బలాన్ని ఇచ్చిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. రాంచీ వేదికగా మొదలయ్యే ఈ సిరీస్‌లో టీమిండియా ఎలా రాణిస్తుందన్నదానిపై ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

# రామ్‌చరణ్ చెమటోడ్చిన 'చికిరి'..



**హైదరాబాద్,** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' నుంచి విడుదలైన 'చికిరి' పాట యూట్యూబ్‌లో సంచలనం సృష్టించింది. అన్ని భాషల్లో కలిపి ఇప్పటికే 100 మిలియన్ల వ్యూస్‌ను దాటిన ఈ పాటపై ప్రేక్షకుల్లో ఉత్సాహం తారాస్థాయికి చేరింది. ఈ విజయాన్ని మరింతగా సెలబ్రేట్ చేసుకునేందుకు మేకర్స్ తాజాగా 'చికిరి సాంగ్ మేకింగ్ వీడియో'ను విడుదల చేయగా, అది నెట్టింట వైరల్‌గా మారింది. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ విలేజ్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ నటిస్తోంది. ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు త్రిపాఠి, సత్య తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే టీజర్, గ్లింప్స్, పాటలతో భారీ బజ్ క్రియేట్ చేసింది. తాజాగా విడుదలైన మేకింగ్ వీడియోలో రామ్ చరణ్, జాన్వీ కపూర్, బుచ్చిబాబు సనా, సినిమా యూనిట్ మొత్తం సుమారు 45 నిమిషాల పాటు ట్రెక్కింగ్ చేస్తూ మహారాష్ట్రలోని పుణే-సవల్య ఘాట్ ప్రాంతంలోని కొండపై ఉన్న లొకేషన్‌కి చేరుకున్న దృశ్యాలు చూపించారు. ఎత్తైన కొండల మధ్య ఉన్న పచ్చదనం ఈ లొకేషన్‌ను అద్భుతంగా మలచింది. ట్రెక్కింగ్ సమయంలో రామ్‌చరణ్ అలసిపోతూ కొంతసేపు ఆగి, మళ్లీ ముందుకు సాగిన సన్నివేశం వీడియోలో హైలైట్‌గా నిలిచింది. చివర్లో బుచ్చిబాబు, రామ్‌చరణ్‌ల మధ్య 'చిరుత' సినిమా గురించి జరిగిన చిన్న సంభాషణ అభిమానుల్ని ఆకట్టుకుంది. చరణ్, జాన్వీతో పాటు మొత్తం యూనిట్ ట్రెక్కింగ్ ద్వారానే షూటింగ్ స్పాట్‌కు చేరుకోవాల్సి రావడం టీమ్ డెడికేషన్‌ను చూపించింది. ఈ మేకింగ్ వీడియో ద్వారా రామ్ చరణ్ శ్రమ, బుచ్చిబాబు నిబద్ధత, ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ మాంత్రికతుకలిసిపోవడంతో 'పెద్ది' సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. అభిమానులు ఇప్పుడు ఈ భారీ పాన్ ఇండియా చిత్ర విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.


## లాలో కృష్ణ సదా సహాయతే యాభై లక్షల ఖర్చుతో

# వంద కోట్ల వసూళ్లు



**అహ్మదాబాద్,** అత్యంత తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కి, ఆశ్చర్యకర స్థాయిలో వసూళ్లు సాధించిన చిత్రాల సరసన ఇప్పుడు గుజరాతీ సినిమా 'లాలో కృష్ణ సదా సహాయతే' నిలిచింది. కేవలం యాభై లక్షల రూపాయల వ్యయంతో నిర్మితమైన ఈ చిత్రానికి ఇప్పుడు వంద కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు రావడం గుజరాతీ సినీ చరిత్రలోనే అరుదైన ఘట్టంగా మారింది. ఈ చిత్రాన్ని అంకిత్ సఖియా తెరకెక్కించగా, జాతీయ స్థాయి అవార్డు గ్రహీత మానసి పరేఖ్ నిర్మాతగా వ్యవహరించారు. ప్రధాన పాత్రలో కారన్ జోషి నటించగా, కథానాయికగా రీవా రాచ్ కనిపించింది. శ్రుహద్ గోస్వామి కీలక పాత్రలో కట్టిపడేశారు. అతిగా హంగులు, ఆర్భాటాలు లేకుండా, సరళమైన కథతో, మనసును తాకే భావోద్వేగాలతో ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. కథానాయకుడు ఒక ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించే సాధారణ వ్యక్తి. ఆర్థిక ఇబ్బందులు, గతంలోని చేదు అనుభవాలు అతడిని వదలకుండా వెంబడిస్తుంటాయి. ఈ పరిస్థితుల్లో అనుకోకుండా ఒక ఫార్మ్ హౌస్‌లో చిక్కుకుపోయే సంఘటన అతడి జీవితానికి మలుపు తీసుకువస్తుంది. అక్కడ మానవ రూపంలో శ్రీకృష్ణుడు దర్శనం ఇస్తారు. ఆ తర్వాత ఇద్దరి మధ్య ఏర్పడిన స్నేహం హీరో జీవితాన్ని పూర్తిగా మార్చేస్తుంది. శ్రీకృష్ణుడి సాన్నిధ్యంలో అతడు తన భయాలు, బాధలు, గతపు భారాన్ని మరిచి కొత్త ఆశలతో ముందుకు సాగుతాడు. భక్తి, స్నేహం, దైవానుగ్రహం అనే మూడు కోణాల సమ్మేళనంగా ఈ కథ సాగుతుంది. సాధారణ ప్రేక్షకులే కాకుండా, కుటుంబ సమేతంగా సినిమాను వీక్షించే వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ చిత్రానికి విశేష స్పందన లభిస్తోంది. కంటెంట్‌పై నమ్మకంతో సినిమాను రూపొందించిన తీరే ఈ సంచలన విజయానికి కారణమని సినీ విశ్లేషకులు పేర్కొంటున్నారు. గుజరాతీ చిత్ర పరిశ్రమకు ఇది కొత్త శక్తిని ఇస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా చూస్తే యాభై లక్షల పెట్టుబడి, వంద కోట్ల వసూళ్లు అనే అద్భుత గణాంకం ఈ సినిమాను ఇటీవలి కాలంలోనే అత్యంత పెద్ద విజయాల్లో ఒకటిగా నిలిపింది. భక్తి, భావోద్వేగం, సానుకూల సందేశంతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న ఈ చిత్రం ఇంకా ఎన్నో రోజులు థియేటర్లలో సందడి చేసే సూచనలు కనిపిస్తున్నాయి.

# నవీన్ పోలిశెట్టి రీ-ఎంట్రీ...



**-ప్రమాదం తర్వాత హోలిడే కానుకగా 'అనగనగా ఒక రాజు'...**

**హైదరాబాద్,** టాలీవుడ్‌లో తన ప్రత్యేకమైన కామెడీ టైమింగ్‌తో యువ ప్రేక్షకుల్లో పెద్ద ఫాలోయింగ్ సంపాదించుకున్న హీరో నవీన్ పోలిశెట్టి ప్రమాదం తర్వాత మళ్లీ తెరపై నిలబడేందుకు సిద్ధమయ్యాడు. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ', 'జాతిరత్నాలు' సినిమాలతో భారీ గుర్తింపు తెచ్చుకున్న ఆయన తాజాగా 'అనగనగా ఒక రాజు' చిత్రంతో రీ-ఎంట్రీ ఇస్తున్నారు. అయితే ఈ సినిమా ప్రారంభించిన కొద్దికాలానికే జరిగిన ప్రమాదం ఆయన కెరీర్‌ను తాత్కాలికంగా నిలిపేసింది. ఆ ప్రమాదంలో చేతికి, వెన్నెముకకు తీవ్రమైన గాయాలు కావడంతో దాదాపు ఏడాది పాటు పూర్తిగా షూటింగ్‌కు దూరంగా ఉండాల్సి వచ్చింది. బెడ్‌రెస్ట్ నుండి కోలుకునే సమయంలో సినిమాలు మళ్లీ చేయగలనా లేదా అనే డైలమాలో కూడా ఉన్నానని నవీన్ తాజాగా వెల్లడించారు. దీర్ఘ విశ్రాంతి తర్వాత పూర్తిస్థాయిలో కోలుకుని, తిరిగి షూటింగ్‌లో పాల్గొని సినిమా పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ చిత్రాన్ని సంక్రాంతి 2026 కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా విడుదలైన ఫస్ట్ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో నవీన్ భావోద్వేగంగా మాట్లాడారు. "నేను సైలెంట్ బ్యాచ్ కాదు.. అల్లరి చేసే బ్యాచ్. ఈ రోజు ఈ స్థాయికి రావడానికి కారణం మీ ప్రేమ, సపోర్టే. ప్రమాదం తర్వాత మళ్లీ ఎంటర్‌టైన్ చేయగలనో లేదో అనుమానం వచ్చింది. కానీ మీ ఆశీస్సులు నన్ను మళ్లీ లేపాయి. ఈ సినిమాలో నేను పాట పాడాను, డ్యాన్స్ చేశాను.. పండగకి మీ ముందుకు వస్తున్నా" అని ఆయన పేర్కొన్నారు. తన వెన్నెముక గాయాలపై మాట్లాడుతూ.. ఆ సమయంలో శారీరకంగా, మానసికంగా చాలా కష్టపడ్డానని, కానీ అభిమానుల ప్రేమే తనకు శక్తినిచ్చిందని తెలిపారు. ఇప్పుడు 'అనగనగా ఒక రాజు'తో కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతున్నానని చెప్పారు. ప్రమాదాన్ని జయించి మళ్లీ కెమెరా ముందు నిలిచిన నవీన్ ప్రయాణం ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు పెరుగుతుండగా, సంక్రాంతి సీజన్‌లో ఈ చిత్రం పెద్ద సర్‌ప్రైజ్ ఇవ్వబోతుందనే టాక్ వినిపిస్తోంది.

# నా కొడుకుపై సైబర్ దాడి జరుగుతోంది...



**-కుట్రతోనే టార్గెట్ చేస్తున్నారు...**

**కొచ్చి,** ప్రముఖ మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌ను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుని సైబర్ దాడి జరుగుతోందని ఆయన తల్లి, సీనియర్ నటి మల్లికా సుకుమారన్ సంచలన ఆరోపణలు చేశారు. తన కొడుకును సినీ పరిశ్రమ నుంచి పూర్తిగా తొలగించాలనే కుట్రతో కొందరు పనిచేస్తున్నారని, అతడి కెరీర్‌ను అంతం చేయాలనే దురుద్దేశంతోనే ఈ నెగటివ్ ప్రచారం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మలయాళ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మల్లిక మాట్లాడుతూ.. "పృథ్వీరాజ్ గురించి సోషల్ మీడియాలో నిరంతరం తప్పుడు ప్రచారం జరుగుతోంది. అతడిని ఒక నటుడిగా పరిశ్రమ నుంచి ఎరేజ్ చేయాలన్న లక్ష్యంతోనే కొందరు గ్రూప్‌లు పనిచేస్తున్నాయని నాకు అనిపిస్తోంది. ఓ సినిమా వస్తే చాలు.. దానిని టార్గెట్ చేసి ట్రోలింగ్, నెగటివ్ క్యాంపెయిన్ మొదలుపెట్టేస్తున్నారు. ఇది వృత్తిపరంగా మాత్రమే కాదు, వ్యక్తిగతంగా కూడా అతడికి మానసికంగా ఇబ్బందులు కలిగించేలా చేస్తున్నారు" అని తీవ్రంగా స్పందించారు. ఇటీవల పృథ్వీరాజ్ నటించిన 'విలాయత్ బుద్ధ' సినిమా విడుదలకు ముందు నుంచే అతడిపై నెగటివ్ ప్రచారం ఎక్కువైంది అని ఆమె పేర్కొన్నారు. ఈ చిత్రాన్ని జయన్ నంబియార్ దర్శకత్వం వహించగా, నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా విడుదలైన తరువాత కూడా కొందరు కావాలనే అతడిని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేస్తున్నారు అని మల్లిక ఆరోపించారు. "ప్రతి నటుడికీ విమర్శలు సహజమే. కానీ ఇది విమర్శలు దాటి ఒక దశకు వెళ్లిపోయింది. అతడిని వ్యక్తిగతంగా దెబ్బతీయాలన్న ఉద్దేశంతో చేస్తున్న దాడిలా కనిపిస్తోంది. నేను తల్లిగా ఇది చూస్తూ మౌనంగా ఉండలేను" అని ఆమె వాపోయారు. ఈ వ్యాఖ్యలు వెలుగులోకి రావడంతో మలయాళ చిత్ర పరిశ్రమలో కలకలం రేగుతోంది. పృథ్వీరాజ్‌కు మద్దతుగా పలువురు అభిమానులతో పాటు సెలబ్రిటీలు కూడా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. సైబర్ దాడులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వ్యక్తిగత జీవితాల్లోకి బలవంతంగా చొరబడే ట్రోలింగ్‌ను అడ్డుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com